

మా కలం.. మీ వజ్రాయుధం..

APTEL 2022 / 16169

# టుడే పల్లె సాక్షి

తెలుగు దిన పత్రిక

pallesakshi2022@gmail.com

youtub : pallesakshi news








PUBLISHED FROM : AMARAVATHI, VIJAYAWADA, HYD, KURNOOL, NANDYALA, KADAPA, ANANTAPUR, CHITOOR, ALL DISTRICTS IN ANDHRA PRADESH & TELANGANA

| కర్నూలు : ఎడిటర్ : వి.లింగమూర్తి | సంపుటి : 4 సంచిక : 39 | పేజీలు : 8 | వెల రూ.4/- | email : pallesakshi2022@gmail.com | ఆదివారం 06-07-2025 |
|---|---|---|---|---|---|


## ఆంధ్రప్రదేశ్ స్త్రీనిధిలో ఉద్యోగాలకు...

డిగ్రీ పాసైతే చాలు

# నోటిఫికేషన్ విడుదల..!!

**కాంట్రాక్ట్ ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు**




- ఏదైనా కోర్సులో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు..
- ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 170 పోస్టులను భర్తీ చేయనుంది
- అభ్యర్థులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నివాసితులై ఉండాలి
- దరఖాస్తుదారుల వయోపరిమితి 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి
- రిజర్వేషన్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు వర్తిస్తుంది
- అర్హతలున్నవారు జులై 18, 2025వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- ఆన్‌లైన్ దరఖాస్తులు జులై 7, 2025వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమవుతాయి
- దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.1,000 చెల్లించవల్సి ఉంటుంది
- ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది
- ఎంపికైన వారికి నెలకు రూ.25,000 నుంచి రూ.30,000ల జీతంతోపాటు ఇతర అలవెన్సులు

2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్త్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్.. కాంట్రాక్ట్ ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏదైనా కోర్సులో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న స్వయం సహాయక మహిళా గ్రూప్ స్త్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్.. కాంట్రాక్ట్ ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఏదైనా కోర్సులో డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 170 పోస్టులను భర్తీ చేయనుంది. దరఖాస్తు విధానం, అర్హతలు, ఎంపిక విధానం వంటి ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ కోర్సులో ఉత్తీర్ణత సాధించి ఉండాలి.



పసిడి ప్రియులకు పండగలాంటి వార్త..

## భారీగా పడిపోయిన బంగారం ధర!

**దేశవ్యాప్తంగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి.**

**ఇది కొనుగోలుదారులకు మంచి అవకాశం...**

**నిన్నటితో పోల్చి చూస్తే గోల్డ్ నేడు మరింతగా తగ్గినట్లు గమనించవచ్చు**

ముఖ్యంగా బంగారం ధరలు దిగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా ఉన్నటువంటి బంగారం ధర తగ్గి రావడమే ఒక కారణం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. అంతర్జాతీయ మార్కెట్‌లో పరిస్థితులు అనుకూలంగా ఉండటం, పెట్టుబడిదారుల ఆసక్తి స్టాక్ మార్కెట్స్ పై ఉండడంతో బంగారం ధరలు తగ్గాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. జూలై 5వ తేదీ శనివారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇది కొనుగోలుదారులకు మంచి అవకాశం. నిన్నటితో పోల్చి చూస్తే గోల్డ్ నేడు మరింతగా తగ్గినట్లు గమనించవచ్చు. కొద్ది రోజుల వరకు బంగారం ధరలు లక్ష రూపాయలు వరకు దాటగా, ప్రస్తుతం స్వల్పంగా దిగివస్తున్నట్లుగా కనిపిస్తుంది. ముఖ్యంగా బంగారం ధరలు దిగడానికి ప్రధాన కారణం అంతర్జాతీయంగా ఉన్నటువంటి బంగారం ధర తగ్గి రావడమే ఒక కారణం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. అంతర్జాతీయ మార్కెట్‌లో

..2వ పేజీలో



## చిన్నారుల కలల సాకారానికి..

# అండగా నిలుస్తాం..!!


- తమకు చదువు చెప్పించాలంటూ నెల్లూరు కమిషనర్‌కు ఇద్దరు చిన్నారులు విజ్ఞప్తి
- చదువు కోసం కమిషనర్‌ను చిన్నారులు ప్రాధేయపడటం కలచివేసింది
- తమకు చదువు చెప్పించాలంటూ నెల్లూరు కమిషనర్‌కు ఇద్దరు చిన్నారులు విజ్ఞప్తి
- పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య
- చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అండగా నిలుస్తాం : మంత్రి లోకేశ్

**అమరావతి :** తమకు చదువు చెప్పించాలంటూ నెల్లూ రు కమిషనర్‌కు ఇద్దరు చిన్నారులు విజ్ఞప్తి చేయడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. చదువు కోసం కమిషనర్‌ను చిన్నారులు ప్రాధేయపడటం కలచివేసింద న్నారు. 'ఓ సారూ.. మాకూ చదువు చెబుతారా?' అం టూ ఇద్దరు చిన్నారులపై ఓ ప్రముఖ ఛానెల్‌లో వచ్చిన కథనంపై నారా లోకేశ్ స్పందించారు. చిన్నారులు పెంచలయ్య, వెంకటేశ్వర్ల చదువుకు ఏర్పాట్లు చేయాలని అధి కారులను ఆదేశించారు. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య అని, చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అండగా నిలుస్తామని అన్నారు.

2లో



## ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఆర్‌డీఏ సమావేశం



## ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల్లో

# ఉరుములు మెరుపులతో వర్షాలు..!!

**బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ..**

- ఏపీ, తెలంగాణకు వాతావరణ శాఖ తెలిపింది
- ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది
- గంటకు 40 -50 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం
- రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా
- ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది
- దేశవ్యాప్తంగా రానున్న మూడు రోజులు పాటు భారీ వర్షాలు

..2వ పేజీలో

## శేషాచలం అడవుల్లో పోలీసులపై ఎర్రచందనం...

# స్మగ్లర్ల దాడి..!!

**శేషాచలం అడవుల్లో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్లు, కూలీలు ఎదురుదాడి**

- కావలి వద్ద ఉన్న డంపింగ్ కేంద్రం నుంచి ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా దాడి
- ఈ క్రమంలో స్మగ్లర్లు ఎదురుదాడి చేసి పరారయ్యారు..
- తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు
- అతడి నుంచి రూ.80 లక్షల విలువైన 26 దుంగలు.. 2 కత్తులు, 2 గొడ్డళ్లు స్వాధీనం
- పరారైన మరో 10 మంది ఎర్రచందనం కూలీల కోసం గాలింపు చర్యలు ముమ్మరం
- అదనపు ఎస్పీ వెంకటాద్రి వెల్లడి



**సుండుపల్లి:** అన్నమయ్య జిల్లా శేషాచలం అడవుల్లో పోలీసులపై ఎర్రచందనం స్మగ్లర్లు, కూలీలు ఎదురుదాడికి దిగారు. సుండుపల్లి మండలం కావలి వద్ద ఉన్న డంపింగ్ కేంద్రం నుంచి ఎర్రచందనం దుంగలను తరలిస్తుండగా.. పోలీసులు పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో స్మగ్లర్లు ఎదురుదాడి చేసి పరారయ్యారు. వారిలో తమిళనాడుకు చెందిన గోవిందన్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.80 లక్షల విలువైన 26 దుంగలు.. 2 కత్తులు, 2 గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. పరారైన మరో 10 మంది ఎర్రచందనం కూలీల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు అదనపు ఎస్పీ వెంకటాద్రి వెల్లడించారు.

పల్లె సాక్షి

ఆదివారం 06 జూలై, 2025

## ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల్లో....

# ఉరుములు మెరుపులతో వర్షాలు..!!

### బాంబ్ పేల్చిన వాతావరణ శాఖ..

**ఏపీ, తెలంగాణకు వాతావరణ శాఖ తెలిపింది**

**ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు**

**ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది**

**గంటకు 40 -50 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం**

**రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా**

**ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉంది**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది**

**దేశవ్యాప్తంగా రానున్న మూడు రోజులు పాటు భారీ వర్షాలు**

**వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్‌లో రానున్న మూడు రోజుల్లో ఉరుములు మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈశాన్య అరేబియా సముద్రం నుండి వాయవ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉండటం దీనికి కారణం.**

ఈశాన్య అరేబియా సముద్రం నుంచి వాయవ్య బంగాళాఖాతం వరకు ద్రోణి విస్తరించి ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇప్పుడు ఉత్తర గుజరాత్ నుంచి పశ్చిమ బెంగాల్‌లోని గంగా తీరంలోని ఉత్తర ప్రాంతాలు మీదగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో.. ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశం ఉందన్నారు వాతావరణ శాఖ అధికారులు.



గంటకు 40 -50 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉన్నట్లు అమరావతి వాతావరణ శాఖ ప్రకటించింది. రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. కాగా, దేశవ్యాప్తంగా రానున్న మూడు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ సూచించింది.

**తెలంగాణ వర్ష సూచన ఇలా..** బికనీర్, జైపూర్, దాటియా, సిద్ధి, అసన్సోల్, కలకత్తా, ఆగ్నేయ దిక్కులో ఈశాన్య బంగాళాఖాతం వరకు ద్రోణి కొనసాగుతోంది. ఉత్తర గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ జార్ఖండ్ మీదుగా వాయువ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టం నుండి 3.1 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతున్న ద్రోణి ప్రభావంతో.. ఈరోజు(శనివారం), రేపు (ఆదివారం), ఎల్లుండి (సోమవారం) తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు తెలిపారు.

## రాష్ట్రంలో ప్రజలకు భద్రత లేదు..

### వెంటనే రాష్ట్రపతి పాలన విధించండి-జగన్ సంచలన ట్వీట్!

**ఏపీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, రాష్ట్రంలో తక్షణమే రాష్ట్రపతి పాల తీసుకురావాలని మాజీ సీఎం వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని రాజకీయ నాయకులకు, సాధారణ పౌరులకు రక్షణ లేకుండా పొంతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు రక్షణ కల్పించలేని, రాజ్యాంగాన్ని కాపాడలేని ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదని ఎక్స్ వేదికగా కూటమి ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు.**

కూటమి ప్రభుత్వంపై మరోసారి ఏపీ మాజీ సీఎం జగన్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, రాష్ట్రంలో తక్షణమే రాష్ట్రపతి పాల తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఏపీలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోందన్నారు. వైసీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు పెడుతూ అరెస్టులు చేయిస్తు న్నారని ఆరోపించారు. అదీ వీలుకాకపోతే, తమవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. గుంటూరు జిల్లా మన్నవ గ్రామ దళిత సర్పంచి నాగమల్లేశ్వరరావును పట్టపగలే కొట్టి చంపేప్రయత్నంచేశారని ఆరోపించారు. దీనికి సంబంధించిన వైరల్ అయిన వీడియో రాష్ట్రంలో మాఫియా, దుర్మార్గపు పాలనను తెలియజేస్తోందని రాసుకొచ్చారు. నాగమల్లేశ్వరరావు కుటుంబం మొదటినుంచి వైసీపీలో ఉండడం, ప్రజల్లో వారికి మంచి గుర్తింపు ఉండడం టీడీపీ వారికి కంటగింపుగా మారిందని ఆయన్న అన్నారు. వాళ్ల బెదిరింపులకు భయపడకపోవడంతో.. రాజకీయంగా అక్కడ, ఆ ప్రాంతంలో వైసీపీ ప్రాబల్యాన్ని తట్టుకోలేక స్థానిక ఎమ్మెల్యే తన కార్యకర్తలను పురిగొల్పి ఈ దాడులు చేయించారు. ఆ వీడియోలు చూస్తే, జరిగిన దాడి ఎంత అన్యాయమో, ఎంత హేయమో కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించింది. రెడ్‌బుక్, పొలిటికల్ గవర్నన్స్‌లతో ఆంధ్రప్రదేశ్ రక్తమోడుతోంది. వైయస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలపై ఒక పథకం ప్రకారం తప్పుడు కేసులు, అరెస్టులు, అదీ వీలుకాకపోతే, తనవాళ్లని ప్రోత్సహించి మరీ దాడులు చేయిస్తున్నారు. ఈ దాడులను చంద్రబాబు స్వయంగా ప్రోత్సహిస్తూన్నారని ఆరోపించారు. ఆయన తన వాళ్లతో చేయిస్తున్న ఈ దారుణాలతో, వరుసగా జరుగుతున్న ఘటనల నేపథ్యంలో, రాష్ట్రంలో ఎవ్వరికీ రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయని.. మాఫియా తరహాలో రాష్ట్రాన్ని నడుపుతున్న చంద్రబాబుకు అసలు పదవిలో ఉండే అర్హత ఉందా? రాజకీయ నాయకులకు, పౌరులకు రక్షణ లేని ఈ రాష్ట్రంలో, రాజ్యాంగాన్ని, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, లా అండ్ ఆర్డర్ కాపాడలేని పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన ఎందుకు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను అంటూ ఎక్స్‌లో జగన్ రాసుకొచ్చారు.



## ఆంధ్రప్రదేశ్ స్త్రీనిధిలో ఉద్యోగాలకు

# నోటిఫికేషన్ విడుదల..

**(మొదటిపేజి తరువాయి)** అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా కంప్యూటర్ నాలెడ్జ్, తెలుగు భాషలో ప్రావీణ్యం కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు. మైక్రో ఫైనాన్స్, రూరల్ డెవెలప్‌మెంట్ రంగాల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. అలాగే అభ్యర్థులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నివాసితులై ఉండాలి. దరఖాస్తుదారుల వయోపరిమితి 25 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు వర్తిస్తుంది. ఈ అర్హతలున్నవారు జులై 18, 2025వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు జులై 7, 2025వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమవుతాయి. దరఖాస్తు సమయంలో రిజిస్ట్రేషన్ ఫీజు కింద రూ.1,000 చెల్లించవల్సి ఉంటుంది. అలాగే అవసరమైన డాక్యుమెంట్లు కూడా అప్‌లోడ్ చేయాలి. ఆన్‌లైన్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.25,000 నుంచి రూ.30,000ల జీతంతోపాటు ఇతర అలవెన్సులు అందిస్తారు.

## పసిడి ప్రియులకు పండగలాంటి వార్త..

# భారీగా పడిపోయిన బంగారం ధర!

పరిస్థితులు అనుకూలంగా ఉండటం, పెట్టుబడిదారుల ఆసక్తి స్టాక్ మార్కెట్స్ పై ఉండడంతో బంగారం ధరలు తగ్గాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. జూలై 5వ తేదీ



శనివారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి. జూలై 5వ తేదీ శనివారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,870, 22 క్యారెట్ల ధర రూ.90,640 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,09,900 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.98,720, 22 క్యారెట్ల ధర రూ.90,490 ఉంది. వెండి ధర కిలో రూ.1,09,900 గా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.98,720 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,490 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,19,900 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.98,720, 22 క్యారెట్ల ధర రూ.90,490 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,09,900 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.98,720 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.90,490 లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,19,900 గా ఉంది. విజయవాడలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,720, 22 క్యారెట్ల ధర రూ.90,490లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,19,900 లుగా ఉంది. విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,720, 22 క్యారెట్ల ధర రూ.90,490లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,19,900 లుగా ఉంది. గమనిక, బంగారం, వెండి ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ఆయన ప్రజలను...

# చంపుతూనే ఉంటారు

### : పుతిన్ తీరుపై ట్రంప్ అసహనం

ఉక్రెయిన్‌పై రష్యాతో యుద్ధ విరమణ చేయించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నానాతంటాలు పడుతున్నారు. ఆ దిశగా ఎలాంటి పురోగతి లేకపోవడంతో అసహనం వ్యక్తంచేస్తోన్న ఆయన.. రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై పరుష వ్యాఖ్యలు చేశారు. అలాగే



మాస్కోపై మరిన్ని ఆంక్షలు ఉండొచ్చని బెదిరింపులకు పాల్పడ్డారు. "ఆయన (పుతిన్) అంతే. మనుషులను చంపుతూనే ఉండాలని కోరుకుంటున్నారు. అది ఏమాత్రం మంచిదికాదు" అని మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తంచేశారు అమెరికా కాలమానం ప్రకారం గురువారం ఉదయం 10 గంటలకు ఉక్రెయిన్ యుద్ధం తదితర అశాలపై పుతిన్-ట్రంప్ సుమారు గంటసేపు చర్చలు జరిపారు. ఇంత చేసినా వారు ఏ నిర్ణయానికి రాలేదు. ఈ విషయాన్ని స్వయంగా ట్రంప్ ఆ తర్వాత అంగీకరించారు. ఈ విషయంపై జర్నలిస్టులతో ఆయన చెబుతూనే.. "మేము ఈ రోజు ఎటువంటి పురోగతి సాధించలేదు. ఫోన్‌కాల్‌లో సుదీర్ఘంగా మాట్లాడుకొన్నాం. ఇరాన్ విషయం సహా పలు అంశాలపై మాట్లాడుకొన్నాం. మీకు తెలుసు కదా ఉక్రెయిన్ అంశం చర్చకు వచ్చింది. ఆ విషయంలో నేను ఏమాత్రం సంతృప్తిగా లేను. ఏమాత్రం పురోగతి సాధించలేదు" అని ట్రంప్ నిరాశ వ్యక్తంచేశారు. ఆ అంశంపై పుతిన్ సహాయకుడు యూరీ ఉష్కోవ్ మాట్లాడుతూ ఇరువురు నాయకులు సూటిగా చర్చించుకొన్నారు. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని ట్రంప్ సూచించినా.. పుతిన్ మాత్రం తిరస్కరించారు. ఈ యుద్ధానికి కారణమైన అంశాల్లో రష్యా లక్ష్యాలను సాధించడానికి కట్టుబడి ఉన్నట్లు తేల్చిచెప్పారు. అదే సమయంలో దౌత్య మార్గంలో అంతిమంగా పరిష్కరించుకొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. యుద్ధ విరమణ కోసం ట్రంప్-పుతిన్ చర్చించుకోవడం ఇది ఆరోసారి. ఉక్రెయిన్‌పై కఠిన వైఖరితో వ్యవహరిస్తోన్న రష్యా.. అమెరికా అధ్యక్షుడితో సమావేశం ముగిసిన కొద్దిసేపటికే ఉక్రెయిన్ రాజధాని కీవ్ సహా 13 ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని భారీ దాడులు జరిపిన సంగతి తెలిసిందే.

## పార్టీ ఉందని పిలిచి..

# చంపి గొయ్యి తీసి పాతెట్టాడు..!

### చెల్లితో మాట్లాడుతున్నాడని దారుణం

**తన చెల్లితో చనువుగా మాట్లాడుతున్నాడన్న అక్కసుతో ఓ యువకుడిని గొంతు నులిమి కిరాతకంగా హత్య చేశాడో అన్న. అనంతరం మృత దేహాన్ని గోతిలో పాతిపెట్టిన ఘటన కాకినాడ జిల్లా సామర్లకోట మండలం బ్రహ్మానందపురం గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..**

**విజయవాడ, జులై 5:** విజయవాడలోని పి.వేమవరం గ్రామానికి చెందిన నొక్కు కిరణ్ కార్తీక్ తన తండ్రితో కలిసి గ్రామంలో సివిల్ కాంట్రాక్ట్ పనులు చేస్తున్నాడు. అదే గ్రామానికి నులకతట్టి కృష్ణ ప్రసాద్ చెల్లితో కిరణ్ కార్తీక్ తరచూ ఫోన్ మాట్లాడుతుండేవాడు. ఈ విషయం తెలిసుకున్న కృష్ణ ప్రసాద్.. కిరణ్ కార్తీక్‌కు వార్నింగ్ ఇచ్చాడు. అయినప్పటికీ వారిద్దరి మధ్య ఫోన్



సంభాషణలు కొనసాగడంతో కిరణ్ కార్తీక్‌పై కృష్ణ ప్రసాద్ కక్ష పెంచుకున్నాడు. తన చెల్లి భవిష్యత్తు పాడవుతుందన్న భయం, ఉక్రోషంతో గ్రామానికి చెందిన వినోద్ ద్వారా గత నెల 24 వ తేదీ రాత్రి కిరణ్ కార్తీక్‌ను పార్టీ ఉందని పిలిచి బ్రహ్మానందపురం జగనన్న కాలనీ లే అవుట్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ కిరణ్ కార్తీక్‌పై దాడి చేసి కొట్టి, పిక నులిమి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం గొయ్యి తీసి పాతిపెట్టారు. దీంతో తమ కుమారుడు కనిపించడం లేదని జూన్ 27వ తేదీన కిరణ్ కార్తీక్ తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సామర్లకోట పోలీసులు విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో నిందితులు కృష్ణ ప్రసాద్, వినోద్ లు హత్య చేసిన విషయాన్ని గ్రామ రెవిన్యూ అధికారికి చెప్పారు. ఎమ్మార్వో సమక్షంలో మృత దేహాన్ని పాతిపెట్టిన ఘటన స్థలాన్ని నిందితులు పోలీసులకు చూపించారు. నిందితుల నుంచి వివరాలు సేకరించిన పోలీసులు వారిని కోర్టులో హాజరు పరిచారు. ఘటన స్థలానికి చేసుకున్న మృతుని కుటుంబ సభ్యులు మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. తన కుమారుడు వారి వద్ద పని చేసే కూలీలకు డబ్బులు ఎక్కువ ఇచ్చాడని మందలించానని తనపై కోపంతో ఎక్కడికైనా వెళ్లి ఉంటాడని అనుకున్నామని, కానీ ఇలా జరుగుతుందని అనుకోలేదని మృతుని తండ్రి వీర వెంకటరమణ వాపోయాడు. తన కుమారుడి హత్య చేసిన నిందితులకు ఆశ్రయం కల్పించిన వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను కూడా కఠినంగా శిక్షించాలని మృతుని తండ్రి వీర వెంకట రమణ డిమాండ్ చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ తెలిపారు.

# రూ. 250 కోట్లు అక్రమాస్తులు ఎలా సంపాదించాడు!

**హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులోకి ఈడీ ఎంట్రీ ఇచ్చింది. ఆయనపై ఏసీబీ నమోదు చేసిన కేసు ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ, శివబాలకృష్ణ అతని సోదరుడి ఇంట్లో సోదాలు చేపట్టింది. శివ బాలకృష్ణ ఇన్ని వందల కోట్లు ఎలా సంపాదించారన్న కోణంలో ఈడీ అధికారులు దర్యాప్తును మొదలుపెట్టారు.**

హెచ్‌ఎండిఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ, అతని సోదరుడు నవీన్ కుమార్ నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహించారు. రాజేంద్రనగర్‌తో పాటు చైతన్యనగర్ ప్రాంతాల్లోని శివ బాలకృష్ణ, అతని సోదరుడు నవీన్ కుమార్ నివాసాల్లో దాడులు చేసిన ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. ఏసీబీ నమోదు చేసిన ఆదాయానికి మించిన ఆస్తుల కేసు ఆధారంగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. శివ బాలకృష్ణకు రూ.250 కోట్ల మేర ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు గతంలో ఏసీబీ దాడుల్లో గుర్తించింది. 200 ఎకరాల వ్యవసాయ భూమితో పాటు ఇంటి స్థలాలు, విల్లా తదితర ఆస్తులు గుర్తించిన ఏసీబీ వీటి విలువ బహిరంగ మార్కెట్ లో రూ.250 కోట్లుంటుందని అంచనా వేసింది. ఇప్పటికే శివ బాలకృష్ణ అతని సోదరుడు నవీన్‌ను ఏసీబీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది. తాజాగా ఈడీ నిర్వహించిన దాడుల్లో శివ బాలకృష్ణ, అతని సోదరుడు నవీన్ కుమార్



నివాసాల్లో పలు దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. శివబాలకృష్ణ అడ్డదారుల్లో సంపాధించిన ఆస్తులకు బినామీలుగా వ్యవహరించిన ఆయన సమీప బంధువులైన ముగ్గురిని ఏసీబీ అధికారులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. తాజాగా శివబాలకృష్ణ అతడి సోదరుడి నివాసాల్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలోనే శివబాలకృష్ణ, ఆయన సోదరుడు శివనవీన్ అరెస్టు అయ్యారు. ఈ కేసులో భారీగా నగదు బదిలీలు జరిగినట్టు ఆరోపణలు రావడంతో రంగంలోకి దిగిన ఈడీ ఏసీబీ కేసు ఆధారంగా ఈసిఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. శివ బాలకృష్ణ ఇన్ని వందల కోట్లు ఎలా సంపాధించారన్న కోణంలో ఈడీ అధికారులు దృష్టి సారించారు. మరోవైపు వందల కోట్లు విలువచేసే ఈ ఆస్తులను శివబాలకృష్ణ అక్రమంగా సంపాధించిన ఈడీ అనుమానం వ్యక్తం చేస్తుంది.ఇందుకు సంబంధించిన పలు పత్రాలను కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ క్రమంలోనే త్వరలో శివబాలకృష్ణకు సంబంధించిన అక్రమ ఆస్తులను ఈడీ జప్తు చేసే అవకాశం ఉంది.

## ఉండవల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో

# సీఆర్‌డీఏ సమావేశం

**అమరావతి:** రాష్ట్ర రాజధాని అమరావతికి పరిశ్రమలు రావాలంటే అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి నారాయణ అన్నారు. 2,500 ఎకరాల్లో స్మార్ట్ పరిశ్రమలు తీసుకు వస్తామన్నారు. ఉండ వల్లిలోని సీఎం క్యాంప్ కార్యాల యంలో సీఎం చంద్రబాబు అధ్య క్షతన సీఆర్‌డీఏ సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు




పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... 7 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ చేస్తామన్నారు. 10 వేల మంది కూర్చునేందుకు కన్వెన్షన్ కడితే 2.5 ఎకరాలు ఇస్తామన్నారు. అంతేకాకుండా భాజపా కార్యాలయ నిర్మాణానికి 2 ఎకరాలు కేటాయిస్తామని చెప్పారు. భూముల కేటాయింపుపై కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయాలకు ఆమోదం తెలపడం సహా 7 అంశాలపై సీఆర్‌డీఏ సమావేశంలో నిర్ణయం తీసుకుంది.

# నేడే ఏకలవ్యుని జయంతి వేడుకలు

**అన్నమయ్య జిల్లా, మదనపల్లి , జూలై:5 ( పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి:కలకడ వేణుగోపాల్)** మదనపల్లె లోని ది మదనపల్లె ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో



ఏకలవ్యుని జ యంతి ఆహ్వానం కమిటీ సభ్యు లు వేడుకలు వివరాలు తెలియ జేశారు, విలువిద్యలో అగ్రగ ణ్యుడు, గురుభక్తిలో సాటిలేని వాడు, గురువు లేకుండా అస్త్ర విద్యను అభ్యసించిన ధీరుడు, ఎరుకుల జాతి మూలపురుషుడు, మన ఆరాధ్య దైవం ఏకలవ్యుని జయంతి వేడుకలను ఘనంగా ఆదివారం జరుపు కోవడం జరుగుతుందని తెలిపారు , ఎరుకుల వారి ఆత్మీయ కలయిక ఆహ్వాన కమిటీ ప్రకటించింది. మదనపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఎరుకుల కుల బంధుమిత్రుల ఆధ్వర్యం లో 6 వ ఆదివారం ఉదయం 9 గంటలకు మదనపల్లి లోని రెండవ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట గల అంబేద్కర్ సర్కిల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అక్కడ నుండి గొల్లపల్లి రింగు రోడ్డు , బైపాస్ మీదుగా ర్యాలీగా బయలుదేరి అక్షయ ఫంక్షన్ హాల్ చేరుకోవడం జరుగుతుందని ప్రకటించారు. అక్కడ ఏకలవ్యుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం ఆత్మీయ సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మదనపల్లి ఎమ్మెల్యే యం. షాజహాన్ బాషా, మదనపల్లె రెవెన్యూ డివిజన్ సబ్ కలెక్టర్ వై. మేఘస్వరూప్, మదనపల్లి డియస్పి సాకే మహేంద్ర లు హాజరువుతున్నారని వెల్లడించారు. కావున ఈ సమావేశానికి డివిజన్ లోని ఎరుకుల కులస్థులందరూ, పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏకలవ్య దినోత్సవం ఆహ్వాన కమిటీ సభ్యులు పీవి రమణ, బొజప్ప, కిల్లా నాగరాజ, మల్లెల విశ్వనాథం, రాజన్న, రామ్మూర్తి, శివ, ప్రకాష్ వేమ నారాయణ లు పాల్గొన్నారు.

### సీటీయంలో సుపరిపాలన తొలి అడుగు

# 4వ రోజు కార్యక్రమం

**మదనపల్లె, జూలై:5, ( పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి:కలకడ వేణుగోపాల్)** శనివారం మదనపల్లి రూరల్ మండలం సిటిఎం పంచాయతీ పరిధిలోని సిటిఎం1లో "సుపరిపాలన



తొలి అడుగు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మదనపల్లి శాసనసభ్యులు యం షాజహాన్ బాషా పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలుగుదేశం పార్టీ గత సంవత్సరం నుండి అమలు చేస్తున్న పథకాలపై కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి, ప్రభుత్వ పథకాలు ఎలా ప్రయోజనం చేకూర్చుతున్నాయో వివరిస్తూ, పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒక కుటుంబం తమకు లబ్ధి అయిన పథకాల వివరాలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. వారు మాట్లాడుతూ, 4000 రూపాయల పింఛన్, 39000 రూపాయలు ముగ్గురు పిల్లల కోసం తల్లికి వందనం పథకం, మూడు గ్యాస్ సిలిండర్లు, 25 కేజీలు రేషన్ బియ్యం అందినట్లు తెలిపారు. ఈ వివరాలు ఎమ్మెల్యే యం షాజహాన్ బాషా గారికి తెలియజేయడం ద్వారా ప్రజలు ప్రభుత్వ పథకాలపై ఎంతగానో సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ పరిశీలకు లు గురుమూర్తి గౌడ్, సురేష్, అలాగే పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు. వారి సమిష్టి భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రత్యక్షంగా తెలియజేయబడి, ప్రజల నమ్మకాన్ని మరింత బలపరిచే దిశగా ముందడుగు వేస్తోంది.

### రాయచోటి ఘటనపై తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే

# కఠిన చర్యలు..

**అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి, జులై 05: ( పల్లె సాక్షి జిల్లా ప్రతినిధి:** రాయచోటి ఘటన గురించి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని, జిల్లా శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్



హెచ్చరించారు. జాతీయ భద్రతకు భంగం కలిగించేలా సోషల్ మీడియా ఇతర ప్రసారమాధ్యమాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేసినా, అవాస్తవాలను సృష్టించినా, పుకార్లు ప్రసారం చేసినా, షేర్ చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మరియు సామాజిక మధ్యమాలలో గ్రూప్ అడ్మిన్ లు ప్రతి సమాచారాన్ని తనిఖీ చేసుకోవాలని, మరియు ఒక వేళ ఆయా గ్రూపుల్లో తప్పుడు సమాచారం వస్తే గ్రూప్ అడ్మిన్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఓ ప్రకటనలో హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ. రాయచోటి ఘటన గురించి ఈ నెల 3వ తేదీన పత్రికా ప్రకటన జారీ చేశామని, ఈ విషయం గురించి కేంద్ర దర్యాప్తు బృందం విచారణ చేస్తున్నారు. కావున ఎటువంటి విషయాలు ఉన్నా అధికారికంగా అన్నమయ్య జిల్లా పోలీస్ వారు తెలియజేస్తారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన విషయమని, ప్రజలు భయభ్రాంతులు కలిగించే ఊహాగానాలు, కథనాలు, దృశ్యాలు సృష్టించినా, పుకార్లు వ్యాప్తి చేసినా, ప్రసారం చేసినా షేర్ చేసినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమాజంలో ముఖ్యంగా మీడియా పాత్ర విలువైనదని పోలీసు శాఖకు సహకరించాలన్నారు. ఏదైనా విషయానికి సంబంధించి పోలీసు అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలని, తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్న వారిపై, సృష్టిస్తున్న వారిపై, షేర్ చేస్తున్న వారిపై నిఘా ఉంచినట్లు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, జాతీయ భద్రతకు కు సంబందించిన విషయాలలో తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం చాలా తీవ్రమైన నేరం గా పరిగనించబడుతుంది. మరియు చట్ట పరమైన పర్యావసనాలు కఠినంగా ఉంటాయి. కావున ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాని ప్రమాణీకతను తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యమని జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ గారు సూచించారు.

# మెప్మా రిసోర్స్ పర్సన్ రిసోర్స్ పర్సన్స్‌లకు ట్యాబ్‌ల పంపిణి

**మహిళలు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేసేలా రాష్ట ప్రభుత్వం అండగా ఉందని కలెక్టర్ (ఇన్చార్జి) .గోపాలకృష్ణ తెలిపారు**

**ఒంగోలు పల్లె సాక్షి న్యూస్ 06 జులై 2025** . పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) లోని రిసోర్స్ పర్సన్స్ (ఆర్.పీ)కు 164 ట్యాబులు మరియు డిజీ లక్ష్మిలకు 100 బయోమెట్రిక్ పరికరాలను శనివారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో పంపిణీ చేశారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ .పి. శ్రీహరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఆస్టర్ రమేష్ ఆసుపత్రి ఒంగోలు బ్రాంచ్ సీఈవో డాక్టర్ అల్లూరి నితిన్, గైనకాలజీ డాక్టర్ ప్రతిమ పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్లు తమ గ్రూపులకు సంబంధించిన వివరాలు, లావాదేవీలను పుస్తకాలలో కాకుండా నేరుగా ఈ ట్యాబ్ లలో నమోదు చేయాల్సి ఉంటుందని మెప్మా పీ.డి. చెప్పారు. తద్వారా ఆ వివరాలు ముఖ్యమంత్రి డాష్ బోర్డుకు అనుసంధానం అవుతాయన్నారు.

**రాష్ట్రంలోనే తొలిసారిగా...**

ఆస్టర్ రమేష్ యాజమాన్యం మరియు మెప్మా మధ్య ఈ కార్యక్రమంలో ఒక ప్రత్యేక అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం మెప్మా మహిళలకు అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాలను ఆస్టర్ రమేష్ ఆసుపత్రి వైద్యులు నిర్వహిస్తారు. చికిత్స అవసరమైన వారికి ఆయా కేసులను బట్టి 20 శాతం వరకు ఫీజులో రాయితీ ఇస్తారు. మెప్మా మహిళల కుటుంబ సభ్యులు చదువుకున్నట్లయితే వారి అర్హతను బట్టి తమ ఆసుపత్రిలో ఉద్యోగ అవకాశాలను కూడా కల్పిస్తారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రకాశం జిల్లాలో ఒక ప్రైవేటు ఆసుపత్రితో ఈ తరహా ఒప్పందం జరిగింది. మా అమ్మ కూడా ఎస్. హెచ్. జి. లీడర్... ఈ సందర్భంగా కలెక్టర్ గోపాలకృష్ణ మాట్లాడుతూ తన తల్లి కూడా స్వయం సహాయక సంఘ (ఎస్ .హెచ్. జి.) లీడర్ అని చెప్పారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగానూ సాధికారత సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 20 ఏళ్ల క్రితమే ముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందడుగు వేసేలా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటున్నట్లు తెలిపారు. మహిళలకు గౌరవంతో పాటు ప్రత్యేక గుర్తింపు కూడా ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు చెప్పారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మహిళలకు ఆస్తిలో వాటా వచ్చేలా





చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. అనంతరం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం నారా చంద్రబాబు నాయుడు కృషి






చేశారని చెప్పారు. ఆయన కృషికి నిదర్శనమే నేడు స్వయం సహాయక సంఘాల మహిళల విజయాలు అని వ్యాఖ్యానించారు. ఎస్ హెచ్ జి మహిళలు 10 మందికి ఉపయోగపడేలా ఉండాలని, జిల్లాను అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకువెళ్లాలని ఆయన సూచించారు. తద్వారా సమాజంలో ఎస్ హెచ్ జి మహిళకు గౌరవం పెరుగుతుందన్నారు. పీ -4 పథకం కింద లబ్ధి పొందేందుకు ఒంగోలు నియోజకవర్గంలో 10,700 బంగారు కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. ఆయా కుటుంబాలు అన్ని విధాల అభివృద్ధి చెందేలా మెప్మా ఆర్పీలు తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలని ఎమ్మెల్యే చెప్పారు. విద్యార్థులు దుర్వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుకునేలా విద్యా వ్యవస్థలో పలు మార్పులు తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. నూతన యూనిఫారం, మెరుగ్గా తల్లికి వందనం, నాణ్యమైన భోజనం వంటివి ఇందులో భాగమేనని తెలిపారు. ఆయా బంగారు కుటుంబాలకు ప్రభుత్వం తరఫునుంచి, అదేవిధంగా మార్గదర్శకుల నుంచి కూడా అందే అవకాశం ఉన్న సహాయాన్ని వివరించాలని అన్నారు. ఒక్కొక్కటి సుమారు 30 వేల రూపాయల విలువైన ట్యాబ్ ను ఆర్.పీ. లకు ప్రభుత్వం అందిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా డిగ్రీ విద్యార్హత కలిగిన డిజి లక్ష్మి లకు కూడా కామన్ సర్వీస్ సెంటర్లు ( సి .ఎస్. సి) లు మాదిరిగా సేవలు అందిస్తూ మరింత ఆదాయం పొందేలా బయోమెట్రిక్ పరికరాలను కూడా ఇస్తున్నామన్నారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని పనిచేయాలని ఆర్. పి. లకు ఆయన పిలుపునిచ్చారు. ఎలాంటి సహకారం కావాలన్నా వ్యక్తిగతంగా తాను అండగా ఉంటానని, ప్రభుత్వం నుంచి కూడా అవసరమైన సహాయం అందేలా చూస్తానని మెప్మా కు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. డాక్టర్ అల్లూరి నితిన్ మాట్లాడుతూ తమ ఆసుపత్రి ద్వారా అందించే వైద్య సదుపాయాలను, రాయితీల వివరాలను వెల్లడించారు. ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా మహిళలకు వచ్చే సమస్యల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ ప్రతిమ ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఐ.బి. ఫణి కుమారి, బి.ఎల్ . రాణి, ఏవో వినీల్ కుమార్, మెప్మా జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భారతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మామిడి రైతులపై మాట్లాడే హక్కు వైసీపీకి లేదు

**గంగాధర నెల్లూరు, జూలై 5(పల్లె సాక్షి):** మామిడి రైతుల గురించి మాట్లాడే అర్హత వైసిపి పార్టీకి లేదని జిల్లా టిడిపి కార్యదర్శి కృష్ణమ నాయుడు, మాజీ మార్కెటింగ్ కమిటీ వైస్



చైర్మన్ శ్రీధర్ యాదవ్ అన్నారు. గంగాధర నెల్లూరు మండలంలో మీడియాతో మాట్లాడుతూ రైతులను ఆదుకోవడానికి ప్రత్యేకంగా టన్నుకు 4000 రూపాయలను అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. వైసిపి నాయకులు మామిడి రైతులపై అనవసరమైన మాటలు చేయడం తగదని అన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి ఎన్నడూ రైతులకు మేలు చేయలేదని మండిపడ్డారు. నేడు మామిడి రైతులను ఆదుకోవాలని అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. వైసిపి నాయకులు రైతులపై అనవసర మాటలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ వ్యాక్సిన్

**పెనుమూరు, జూలై 05 (పల్లె సాక్షి ప్రతినిధి):-** జూలై ఆరవ తేదీ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పశువైద్యశాల మరియు సాతంబాకంలోని



పశువైద్యశాలలో ఆదివారం పెంపుడు కుక్కలకు ఉచి తంగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేస్తామని మండల పశు వైద్యాధికారి సుబ్ర హ్మణ్యం తెలిపారు. కావున మండలంలో కుక్కలను పెం చుకుంటున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## నేషనల్ లోక్ ఆధాలత్ ద్వారా

# రూ.1,24,79,075/- సెటెల్డ్

**పాకాల, జులై 5 (పల్లె సాక్షి ప్రతినిధి):** తిరుపతి జిల్లా పాకాల మండలం స్థానిక కోర్టు నందు పి.పూర్ణిమా దేవి, జూనియర్ సివిల్ జడ్జి కమ్-చైర్ పర్సన్ ఆధ్వర్యంలో సభ్యుడు: జి. చంద్ర మెహన్, అడ్వకేట్ సమక్షంలో పాల్గొన్నవారు: జి.గురు స్వామి నాయుడు, జి.చంద్ర మోహన్, డి.సుబ్రమణ్యం రెడ్డి, బి.సి.రెడ్డ ప్ప నాయుడు, జే.ఎం.గౌరీశంకర్ రాజు, ఎన్.మధుసూదన్ రెడ్డి,



ఏ.పి.పి సునీల్ పోలీసు అధికారులు పాకాల సిఐ మరియు కల్లూరు సిఐ పాల్గొని శనివారం నేషనల్ లోక్ ఆధాలత్ నిర్వహించారు. లోక్ ఆధాలత్ లో ఉన్న మొత్తం క్రిమినల్, సివిల్, చిన్న కేటగిరీ మరియు బ్యాంక్ కేటగిరీలో ఉన్న మొత్తం 75 కేసులను పరిష్కరించారు. ఈ కేసులకు గాను సెటెల్డ్ అయినా అమౌంటు రూ.1,24,79,075/- ఒక కోటి ఇరవై నాలుగు లక్షల డెబ్బై తొమ్మిదివేల డెబ్బై ఐదు రూపాయలు సెటెల్డ్ చేసామని తెలిపారు.

## మామిడి కి ?12 చెల్లింపుకు కట్టుబడినందుకు ధన్యవాదములు

**సరఫరా చేసి 14 రోజులైన రైతు బిల్లులు చెల్లించాలి.. జూలై 22 న ఘనంగా ప్రపంచ మామిడి దినోత్సవం**


**సియం హామీని నిలబెట్టండి...మామిడి రైతుల సంక్షేమ సంఘం..**


**తిరుపతి జూలై 5( పల్లె సాక్షి ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతాంగానికి కచ్చితంగా కిలో కు ?12 గిట్టుబాటు ధర చెల్లిస్తుందని సియం హామీ ఇవ్వడం పట్ల చిత్తూరు జిల్లా మామిడి రైతుల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసింది..శని వారం చిత్తూరు ఎస్టీయు కార్యాలయం లో మామిడి రైతుల సంక్షేమ సంఘం కమిటీ సమావేశం సంజీవ రెడ్డి అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశం లో పాల్గొన్న ఆనంద్ నాయుడు,, డా. టి. జనార్దన్ లు మాట్లాడుతూ కుప్పం లో జరిగిన సమీక్షా సమావేశం లో ముఖ్యమంత్రి 12?(8o4)అమలు జరిగి తీరుతుందని ఘంటా పథం గా తెలియజేయడంతో మామిడి రైతులకు ఎంతో ఊరట కల్గుతోందని పేర్కొన్నారు..పల్ప్ ఫ్యాక్టరీ లకు సైతం జిఎస్టి తగ్గించేందుకు ప్రభుత్వం సమ్మతించినందున ఇకపై రైతులను ఇబ్బందులకు గురిచేయ వద్దని హితవు పలికారు. ఫ్యాక్టరీ లకు మామిడి సరఫరా చేసి,14 రోజులు దాటినందున రైతులకు సత్వరం బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.. వ్యయసాయ పనులు ప్రారంభం అయినందున ప్రస్తుతం పెట్టుబడులు రైతుకు ఎంతో అవసర మని తెలిపారు.జిల్లా యంత్రాంగం ముఖ్యంగా కలెక్టర్ జోక్యం చేసుకొని బిల్లులు చెల్లించేదుకు పూను కోవాలని వారు కోరారు.. పర్మిట్ల మంజూరు లో రాజకీయ జోక్యం మాని ప్రాధాన్యత క్రమం పాటించాలని కోరారు..ఈ సంవత్సరం జూలై 22 న ప్రపంచ మామిడి దినోత్సవం ఘనంగా నిర్వహించాలని కమిటీ తీర్మానం చేసినట్లు తెలిపారు.. ఈ సమావేశం నకు,, పలువురు ప్రముఖులు శాస్త్రజ్ఞులను ఆహ్వానిస్తున్న ట్లు పేర్కొన్నారు..ఈ సమావేశం లో కమిటీ కన్వీనర్ లు,, హరిబాబు చౌదరి, ఉమాపతి నాయుడు,, మునిరత్నంనాయుడు, మునీశ్వర్ రెడ్డి,, త్యాగరాజు రెడ్డి,, భారతి,చెంగల్ రావు తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ కుటుంబ సభ్యులను పరామర్శించిన...

# నారా భువనేశ్వరి, కుప్పం టీడీపీ నాయకులు







**కుప్పం, పల్లె సాక్షి ప్రతినిధి, జూలై 5,** శనివారం ప్రకా శం జిల్లా కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కంచర్ల రామయ్య సంస్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సతీమణి శ్రీమతి నారా భువనేశ్వరి గారు హాజరైనారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించారు కం చర్ల రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా కుప్పం టిడిపి నాయకు లను ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, డాక్టర్ బి ఆర్ డి సురేష్ బాబు, కుప్పం టీడీపీ మునిసిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్, కామత మూరు మాజీ సర్పంచ్ ప్రతాప్ కుప్పం ము న్సిపల్ చైర్మన్ సల్వరాజు నియోజకవర్గ పరిధిలోని పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని కంచర్ల రామయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పల్లె సాక్షి

ఆదివారం 06 జూలై, 2025

10 న కొత్త చెరువు లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనను

# విజయవంతం చేయండి

**సీఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**కొత్త చెరువు:** పుట్టపర్తి నియోజకవర్గం లోని కొత్తచెరువు లో ఈ నెల 10 న ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారి పర్యటనకు విజయవంతం





చేయాలని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా కొత్తచెరువు ప్రభుత్వ బాలురు, బాలికల పాఠశాల , ఇంటర్ ,డిగ్రీ కళాశాలను శనివారం జిల్లా అధికారులతో కలిసి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు. కొత్తచెరువు ప్రభుత్వ పాఠశాల డిగ్రీ కళాశాల మైదానంలో ముఖ్యమంత్రి రాక సందర్భంగా పేదిక ఏర్పాట్లు విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే సమావేశ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో మాజీమంత్రి చర్చించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ విద్యా సంస్థల భవనాలను ,ప్రహరీ గోడలను చక్కని రంగులతో అలంకారంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించడానికి విచ్చేసిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆర్డిఓ సువర్ణ తో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి సభా నిర్వహణ వేదిక ఏర్పాట్లు, విద్యార్థులు ,తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులతో కలసి నిర్వహించే సమావేశ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబు విద్యార్థులతో ముఖాముఖి, మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలసి సహా పంక్తి భోజనం చేసే స్థలాన్ని పరిశీలించి అందుకు తగిన ఏర్పాట్లపై మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తగు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ముస్తాబు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో కలిసి ప్రభుత్వ విద్యాసంస్థల ఆవరణ ప్రాంతాలను పరిశీలించారు. పరిశుభ్రంగా ఉన్న ఆ చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక గ్రామపంచాయతీ అధికారులకు ,పారిశుధ్య సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా ఏర్పాట్లు ఘనంగా ఉండాలని అందుకు తగిన సహాయ సహకారాలు అందించాలని స్థానిక కూటమి పార్టీ నాయకులకు,కార్యకర్తలకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. కొత్తచెరువులో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మంత్రి నారా లోకేష్ గారితో మెగా పేరెంట్స్ టీచర్స్ తో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం పుట్టపర్తి మండలం మామిళ్ళకుంట క్రాస్ వద్ద కూటమి పార్టీల కార్యకర్తలతో ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించే అవకాశం ఉంటుందని తెలిపారు . ముఖ్యమంత్రి పర్యటనకు జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన పయ్యావుల కేశవ్,జిల్లా మంత్రులు సవిత ,సత్యకుమార్ యాదవ్ ,స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,ఎంపీ పార్థసారథి , ఉమ్మడి జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ,ఎంపీ ,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు అవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టపర్తి పర్యటనకు నియోజకవర్గం నుంచి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు

## త్వరలో రాంనగర్, నాయక్ నగర్

# అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మిస్తాం


**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఎంపీ అంబికాతో పాటు పెద్ద ఎత్తున పాల్గొన్న టీడీపీ నేతలు, కార్యకర్తలు**

**సీఎం చంద్రబాబు స్ఫూర్తితో నా కుమార్తె అశ్రిత పీ4లో ముందుకొచ్చారు**

**రాష్ట్రంలో ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలు నెరవేర్చాం.. ఎంపీ అంబికా**

**అనంతపురం :** అనంతపురం నగరంలో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్న రాంనగర్, మారుతి నగర్, నాయక్ నగర్ రైల్వే లైన్ల వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలను



నిర్మించబో తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని మారుతీనగర్ లో నిర్వహించిన సుపరిపాలన తొడుగు కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. మారుతి నగర్ ఫస్ట్ క్రాస్ లోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్తూ ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. పథకాలని వివరిస్తూ ఇందులో మీకు ఏవి వచ్చాయి.. ఏవి రాలేదన్నది ఆరా తీశారు. దాదాపు అన్నిచోట్ల ప్రభుత్వ పని తీరుపై హర్ష వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ తొలి ఏడాదిలోని కీలకమైన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వమిది అన్నారు. అందుకే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. పాఠశాల ప్రారంభం రోజే తల్లికి వందనం ఇచ్చారని.. మెగా డీఎస్సీ, ఉచిత సిలిండర్లు, అన్న క్యాంటీన్లు, పింఛన్ల పెంపు వంటివి చేశామన్నారు. తొలి ఏడాదిలో 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకురావడంతో పాటు 8.50 లక్షల ఉద్యోగాలు కూడా ఇచ్చామన్నారు. 2047కల్లా పేదరికం అన్నది లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమం పట్ల దగ్గుపాటి ఫౌండేషన్ ఫౌండర్, తన కుమార్తె అయిన దగ్గుపాటి అశ్రిత ఆకర్షితులై 25 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ 25 కుటుంబాల బాధ్యత దగ్గుపాటి ఫౌండేషన్ చూసుకుంటుందన్నారు. రాంనగర్, నాయక్ నగర్ లో రైల్వే లైన్ అండర్ పాస్ లేకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరలోనే వీటిని నిర్మించేందుకు భూమి పూజ జరుగుతుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని, తమ ప్రభుత్వానికి మద్దతు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ ఇంచార్జ్ గోళ్ళ సుధాకర్ నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాష్ట్ర కార్యదర్శి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జె ఎల్ మురళీధర్, రాయల్ మురళి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిలు గడ్డం సుబ్రమణ్యం, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, బొమ్మినేని శివ, టిడిపి నాయకులు సరిపుటి రమణ, డిష్ నాగరాజు, దలవాయి వెంకటనారాయణ, సుధాకర్ యాదవ్, సాకే లక్ష్మీనరసింహ, కుంచెపు వెంకటేష్, రాజా రావు, సాకే జయప్ప, కృష్ణకుమార్, ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, నెట్టెం బాలకృష్ణ, మున్వర్, సరళ,వడ్డే భవాని, తాటి మధు, ఇస్మాయిల్, రూపనగుడి రవి రాయల్, ఈడీగ నాగభూషణం, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని...

# పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం: –** లిగర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పిసి%డ%పీఎన్డిటి యాక్ట్ (గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం) కి సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఆడపిల్ల కూడా పుట్టకముందే చనిపోకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమైన పది సూత్రాలలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, గంజాయి, డ్రగ్స్ నివారణ ఎంతో ముఖ్యమైనవని, లింగ నిర్ధారణ నేరమన్నారు. పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, వైద్య ఆరోగ్యశాఖ, న్యాయ శాఖ అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని, లింగ నిర్ధారణ గురించి సమాచారం అందించాలన్నారు.




ఆడపిల్లలను రక్షిద్దాం, బాలికల అభివృద్ధికి తోడ్పడుదాం అనే పోస్టర్లను అన్ని పాఠశాలల్లో ప్రదర్శించాలని, కలెక్టరేట్ డిస్ ప్లే బోర్డులో వచ్చేలా చూడాలన్నారు. కర్ణాటకలోని బళ్లారిలో లింగ నిర్ధారణ చేస్తున్న స్కానింగ్ సెంటర్ల వివరాలు ఇవ్వాలని, డేకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి ఇంటెలిజెంట్ వింగ్ నివేదిక అందించాల న్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి డా.దుర్గేష్, సిఐ భాష, డెమో త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల...

# నిర్లక్ష్యం వహించరాదు

**కొత్తచెరువు రూరల్:** క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తతో ఉండాలని నిర్లక్ష్యం వహించరాదని కొత్తచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూచించారు.



కొత్తచెరువు మండల పరిధిలోని లోచర్ల గ్రామంలో డిటిసి సూపర్వైజర్ ఆబీద్ భాషా ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఈ వ్యాధి లక్షణాలు ఏమనగా దీర్ఘ కాలిక తగ్గు ,ఉదయము సాయంత్రం జ్వరము రావ డం ,ఆకలి మందగించడం తదితర లక్షణాలు ఉంటా యని చికిత్స వలన నయమవుతుందని భయ పడాల్సిన పనిలేదని వారు సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఆరోగ్యవంతంగా జీవించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల ఆశాలు లక్ష్మీదేవి గంగరత్నమ్మ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## ఓబులేశ్వర కొండపై...

# తొలి ఏకాదశి ఉత్సవాలు

**పుట్టపర్తి రూరల్:** పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి వద్ద గల కొండపై వెలసిన ఓబులేశ్వరస్వామి ఉత్సవాలు నేటి నుండి ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ



అధ్యక్షులు .వాసుదేవరెడ్డి తెలిపారు. (ఆదివారము,సోమవారము) రెండు రోజులు ఆలయ కమిటీ ఆధ్వర్యములో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అశేష భక్తాదుల మధ్య నిర్వహించబడ తాయని వారు పేర్కొన్నారు.కనుక యావన్మంది భక్తతాదులు స్వామివారి సన్నిధికి వచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థం ప్రసాదములు స్వీకరించి, స్వామి అనుగ్రహం పొందవలెనని ఆలయ కమిటీ కోరారు. సభ్యులు ఉత్సవాలకు వచ్చేభక్తులకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని, భక్తాదులు స్వామిని దర్శించుకుని, ఓబులేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఓబులేశ్వర స్వామి సేవా సమితి కార్యనిర్వాహక సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, ఉమాపతి,ఆదినారాయణ, రంగారెడ్డి, శంకర్, రామచంద్రారెడ్డి, జయరామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, చిన్నయ్య, జగదీష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 07వ తేదీన పామిడిలో ప్రజా సమస్యల

# పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**పామిడి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అనంతపురం :** ఈనెల 07వ తేదీన సోమవారం పామిడిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పామిడి మండల కేంద్రంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు



వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. పామిడి మండల ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని సూచించారు.

# సాంకేతిక నైపుణ్యతలు పెంపొందించుకోవాలి... జిల్లా ఎస్పీ

**జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి కిట్స్ ను (లెదర్ బ్యాగులు), అందజేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న**

**పుట్టపర్తి క్రైమ్ :** ప్రతి ఒక్కరు సాంకేతిక నైపుణ్యతలు పెంపొందించుకునే విధంగా కృషి చేయాలని జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న సూచించారు. క్షేత్రస్థాయిలో



నిర్వహించా ల్సిన విధులపై శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో దిశ నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఎస్పీ పలు సూచనలు చేశారు జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాలలో గొడవలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు సమాచారాన్ని తెలుసుకొని జిల్లా ఉన్నతాధికారులకు అందించాలన్నారు. జిల్లాలో మొహరం వేడుకలు జరుగుతున్న వేళ ఎక్కడ ఎలాంటి గొడవలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు., అందరూ బాగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి కిట్స్ లెదర్ బ్యాగులను ఎస్పీ గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్. ఐ వలి ,సోషల్ మీడియా ఎస్ఐ ముని ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.


# ఇది తొలి అడుగు, ఇక నాలుగేళ్లు అభివృద్ధి వైపే...ఎమ్మెల్యే

**పుట్టపర్తి రూరల్:**



ఇంతవరకు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేసింది తొలి అడుగు మాత్రమేనని ఇక నాలుగేళ్ల పాటు అభివృద్ధి వైపేనని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. శనివారం పుట్టపర్తి మండల పరిధిలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన అనే కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. వృద్ధులు, గ్రామస్తులు, ఎమ్మెల్యే వెంట ఎంతో ఉత్సాహంగా కలియతిరిగారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సరిగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సందర్శించి ఆ పాఠశాలలో రెండవ తరగతి



చదువుతున్న విద్యార్థులకు ఎమ్మెల్యే సైన్సు పాఠాన్ని బోధించారు. అనంతరం కొట్లపల్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించి, సచివాలయ సిబ్బంది హాజరు శాతాన్ని , రికార్డులను పరిశీలించారు. హాజరు కాని సిబ్బందికి సెలవు మంజూరు చేశారు.గ్రామంలో తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా దానిని వెంటనే పరిష్కరించాలని గ్రామ సచివాలయ కార్యదర్శి గణేష్ కు ఆదేశించారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సంక్షేమ పథకాలు సరిగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం రాచువారిపల్లి గ్రామంలో మండల కన్వీనర్



విజయ్ కుమార్ తండ్రి వెంకటేష్, ఇటీవల మరణించడంతో ఆయన దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె రఘునాథ్ రెడ్డి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి టిడిపి మండల నాయకులు శ్రీరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీ రామ్ నాయక్, సామకోటి ఆదినారాయణ, పుల్లప్ప బుగ్గపల్లి నాగరాజు, కొట్లపల్లి నాయకులు జగన్, రామయ్య, నాగిరెడ్డి, పెద్దపయ్య, నరసింహప్ప, బత్తలపల్లి మహేష్ రాచువారి పల్లి వెంకటప్ప మాజీ సర్పంచ్ నారాయణస్వామి. కేశవ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

APTEL 2022/16169
టుడే పల్లె సాక్షి
కడప
అన్నమయ్య
తిరుపతి

మొహరం పండుగను ప్రశాంత వాతావరణంలో

# జరుపుకోండి : ఎస్సై

**బెల్లంకొండ జులై 5,పల్లె సాక్షి,** మండలంలోని పలు గ్రామాల్లో మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై,డి.ప్రవీణ్ శనివారం తెలిపారు.ఎస్సై మాట్లాడుతూ మండలంలో రహదారులపై బైక్ ర్యాలీలు మితిమీరిన శబ్దంతో డీజే బాక్స్ లు వినియోగించడం నిషేధం అన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అట్లూరులో మహిళా సంరక్షణ

# కార్యదర్శులకు సన్మానం..

**అట్లూరు, జూలై :05: పల్లె సాక్షి** : కడప జిల్లా అట్లూరు మండలంలోని వివిధ సచివాలయంలో విధులు నిర్వహిస్తూ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని బదిలీపై వెళు



తున్న గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులను స్థానిక ఎస్సై బి రామకృష్ణ, పోలీస్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. అట్లూరు మండలంలోని ఐదు సచివాలయాల



పరిధిలో అట్లూరు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి, కొండూరు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వాణి, కుంభగిరి సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇంద్రావతి, ముత్తుకూరు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న శిరీష, కమలకూరు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మౌనిక మహిళా సంరక్షణ కార్యదర్శులను శనివారం కొండూరు పోలీస్ స్టేషన్ లో వారికి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వారిని ఉద్దేశించి ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని ఇక్కడ విధులు నిర్వహించినట్టుగానే బదిలీ అయిన మండలంలో ప్రజలతో మమేకమై మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్, చంద్రశేఖర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు...

అన్నదాతను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట

**పుట్టపర్తి రూరల్ :** పుట్టపర్తి మండలం పరిధిలోని వెంగళమ్మచెరువులో టిడిపి నాయకులు విష సంస్కృతికి తెర లేపారని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు.శ్రీ



సత్యసాయి జిల్లా పుట్టపర్తి మండలం వెంగళమ్మచెరువులో వైయస్సార్ పార్టీ సానుభూతి పరుడు, రైతు వీరనారప్పను వారి కుటుంబీకులను పరామర్శించారు.. గత నాలుగు రోజుల క్రితం రైతు వీరనారప్ప మామిడి చెట్లను కొందరు వ్యక్తులు నరికి వేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వీరనారప్ప కుటుంబీకులను పరామర్శించి,మామిడి చెట్లు నరికిన ప్రాంతాన్ని పరిశీలించారు. వీరనారప్ప కుటుంబీకులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి జరిగిన సమస్యను వివరించి బోరున విలపించారు. తమకు ఎటువంటి ఆధారం లేదని వ్యవసాయమే జీవనాధారం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో కొందరు వ్యక్తులు విష సంస్కృతికి తెర లేపారని, రైతు సాగుచేసే పచ్చని చెట్లను సైతం నరికి వేయడం దారుణమని అన్నారు.ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం ఎప్పుడో కనుమరుగు అయిపోయిందని,రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని తెలిపారు. పేదలకు ఎటువంటి న్యాయం జరగడం లేదన్నారు.గతం జగనన్న ప్రభుత్వంలో మంజూరు అయిన అభివృద్ధి పనులు తప్ప ఎటువంటి అభివృద్ధి కనిపించడం లేదన్నారు. వీరనారప్పకు పోలీసులు,అధికారులు స్పందించి తప్పకుండా న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పల్లె సింధూర ఇంటింటికి కార్యక్రమంలో...

# ప్రజల నుంచి అనూహ్య స్పందన

**ఇంటింటికి వెళ్లి ఎంతో ఓపికతో సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారం చూపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర**

**సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం....అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు తప్పకుండా అందిస్తాం**

**చంద్రన్నది ప్రజా ప్రభుత్వం.... ప్రజా సంక్షేమ ప్రభుత్వం... ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**పుట్టపర్తి :** నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలంలోని కొట్లపల్లి గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో



భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం పాలన అనే కార్యక్రమానికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూరకు అనుహ్యంగా 90 సంవత్సరాల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా డ్యాన్స్ చేస్తూ పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేయి పట్టుకొని నేను సైతం అంటూ ఇంటింటి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా స్థానికులతో కలసి తిరిగారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మా లాంటి వృద్ధులకు పెద్ద కొడుకుగా ప్రతి నెల రూ. 4000 పెన్షన్ ఇవ్వడం వల్లనే సమాజంలో గౌరవంగా బతుకుతూ ఎంతో ఆనందంగా జీవితం గడుపుతున్నామని 90 ఏళ్ల వృద్ధురాలు చక్రమ్మ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి పేద మొహాల్లో చిరునవ్వులు చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికి కూటమిపాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. ఏ గ్రామంలో చూసిన తనకు ప్రజల నుంచి ఆదరాభిమానాలు లభిస్తున్నాయని కూటమి ప్రభుత్వానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకుంటుంటే ఆ కుటుంబాల్లో ఆనందం తో పాటు చిరునవ్వు కనబడుతోందన్నారు. ఇలాంటి మంచి ప్రభుత్వం చిరకాలం ఉండాలని ప్రజలు కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విజిట్ చేశారు. ఆ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థులకు



ఎమ్మెల్యే సైన్స్ పాఠాన్ని బోధించారు. రోడ్డు ఎలా దాటాలి. రోడ్డు దాటి వెళ్ళేటప్పుడు సిగ్నల్స్ పడినప్పుడు ఏ విధంగా ముందుకు వెళ్లాలి అని విద్యార్థులకు అర్థమయ్యేలా ఎమ్మెల్యే పల్లె సింధురారెడ్డి విద్యార్థులకు బోధించారు.

**కొట్లపల్లి గ్రామ సచివాలయాన్ని విజిట్ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి....**ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్ళే కార్యక్రమంలో భాగంగా కొట్లపల్లి గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరు పట్టిని పరిశీలించి హాజరు కాని ఉద్యోగులకు హాజరు పట్టికలో సెలవు దిద్దారు. గ్రామంలో త్రాగు నీటి సమస్య ఉందని స్థానిక గ్రామస్తులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామ సచివాలయం కార్యదర్శి గణేష్ కి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో రచ్చబండ మీద ఆరుగురు మీద ఇంటి వద్ద కూర్చున్న వృద్ధులను వికలాంగులను ఇతంతువులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆప్యాయంగా పలకరించి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు మీకు సక్రమంగా అందుతున్నాయా లేవా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా సమస్యకు ఉండి తన దృష్టికి తీసుకోస్తే తక్షణమే వాటీ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని వారికి హామీ ఇచ్చారు.

**రాచువారి పల్లిలో పుట్టపర్తి మండల టిడిపి కన్వీనర్ విజయ్ కుమార్ తండ్రి దినకర్మకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి...** పుట్టపర్తి మండల టిడిపి కన్వీనర్ కొండూరు విజయకుమార్ తండ్రి కొండూరు వెంకటేష్ ఈ మధ్యకాలంలో మృతి చెందడంతో శనివారం నిర్వహించిన దినకర్మ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె



సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొండూరు వెంకటేష్ సమాధి వద్ద పూలమాలవేసి వారు నివాళు లర్పించారు. మాజీ సర్పంచ్ కొండూరు వెంకటేష్ గారు లేని లోటు తెలుగుదేశం పార్టీకి, ఆ కుటుంబానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.కొండూరు వెంకటేష్ గారు తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడని , సర్పంచ్ గా ఈ గ్రామ ప్రజలకు ఎనలేని సేవలు అందించారని , పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేశారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే ,మాజీ మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే గ్రామంలో ఎస్సీ కుటుంబానికి చెందిన సాలెమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. మృతురాలు సాలెమ్మ భౌతికాయానికి ఎమ్మెల్యే,మాజీ మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. అన్ని విధాలుగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి టిడిపి మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి శ్రీరాం నాయక్ టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ పుల్లప్ప, నాగరాజు ,మహేష్ , రాచు వారిపల్లి సర్పంచ్ వెంకటప్ప మాజీ సర్పంచ్ నారాయణస్వామి, కృష్ణ ,కేశవ , టిడిపి మండల కన్వీనర్లు మైలే శంకర్ శెట్టి వారి జయ చంద్ర, గోపాల్ రెడ్డి, మల్ రెడ్డి ,గంగాధర్ ,గంగాధర్ నాయుడు, సురేష్, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాప్ ఔట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

**పీ4 కార్యక్రమం ద్వారా బంగారు కుటుంబాలకు తమ వంతు సహాయాన్ని అందించండి**

**తల్లికి వందనం ద్వారా తల్లులకు ఆర్థిక సహాయం...జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**

**పుట్టపర్తి :** బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించి శ్రీసత్యసాయి జిల్లాను డ్రాప్ ఔట్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మెగా పిటిఎం (పేరెంట్స్ టీచర్స్ కమిటీ), పీ4 తల్లికి వందనం ..కార్యక్రమాలపై ఎస్పీ వి.రత్న తో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ప్రెస్ మీట్ నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా రాష్ట్రవ్యా ప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ (PTM) కార్యక్రమాన్ని ఈనెల 10వ తేదీన నిర్వహించనుంది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నా మన్నారు.



**కార్యక్రమ ముఖ్యాంశాలు:** ప్రతి విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి పీటీఎంకి హాజరుకావాలి. ఉపాధ్యాయులు అందరూ పాల్గొంటారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌ను తల్లిదండ్రులకు వివరంగా తెలియజేయడం జరుగుతుంది. తల్లులకు రంగోలీ, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి.ఈ సంవత్సరం థీమ్ తల్లిని కేంద్ర బిందువుగా తీసుకుని, విద్యా వ్యవస్థలో తల్లి పాత్రను ప్రధానంగా హైలైట్ చేయడం జరుగుతుంది. పూర్వ విద్యార్థులు (అల్యూమిని), స్కూల్‌కు సహాయం చేసిన దాతలను కూడా ఆహ్వానించడం జరుగుతుంది..ప్రతి పాఠశాలలో స్టూడెంట్స్ ఆధ్వర్యంలో కమిటీలు ఇన్విటేషన్ కమిటీ(విద్యార్థులు స్వయంగా తల్లిదండ్రులను ఆహ్వానిస్తారు), పార్కింగ్ కమిటీ (పాఠశాల పరిసరాలలో వాహనాల ఏర్పాటు కోసం) ...లాంటి కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది

**ప్రభుత్వ అధికారి, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం:** ప్రతి మండలంలో తహసీల్దార్, ఎంపీడీఓ, మునిసిపల్ కమిషనర్ తదితర అధికారులు కార్యక్రమానికి తమ పూర్తి సహకారాన్ని అందిస్తారు. ఎంపీలు, ఎంఎల్ఏలు తదితర ప్రజా ప్రతినిధులు తమ తమ నియోజకవర్గాల్లో ఆ రోజు కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమం ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో మన జిల్లాలోని కొత్తచెరువులో జరుగనుంది

**కార్యక్రమంలో పాల్గొనాల్సిన పాఠశాలలు:** అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు (ప్రైవేట్, ప్రభుత్వ), జూనియర్ కాలేజీలు

**ప్రత్యేక చర్యలు:** కొత్తగా 1వ తరగతిలో 20,789 మంది వి ద్యార్థుల నమోదు అయ్యారు. ఆరవ తరగతిలో 24 వేల మం ది నమోదు అయ్యారు. ఆడిట్‌కై విద్యార్థుల ఆధార్, ఫోటోలు యుడైస్ లో వివరాలు ఖచ్చితంగా లింక్ చేయాలి డ్రాప్ అవుట్స్ నివారించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి.

**పీ4 (Public, Private, People Partnership) కార్యక్రమం :** ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన “P4” (ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం) కార్యక్రమం ద్వారా సామాజిక భాగస్వామ్యంతో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు మాత్రమే భాగస్వాములు కాదు, మార్గదర్శులుగా కీలకపాత్ర పోషిస్తారు.

ZeroPoverty.com” **పోర్టల్ ద్వారా ప్రజల భాగస్వామ్యం...** చదువు పూర్తిచేసిన వ్యక్తులు – గ్రాడ్యుయేట్లు, ఉద్యోగులు, నిపుణులు – తమ నాలెడ్జ్, స్కిల్స్ లేదా ఆర్థిక సహకారం ద్వారా బంగారు కుటుంబాలను ఆదుకోవచ్చు.

**బంగారు కుటుంబాలు** (Target Families) ...రాష్ట్రవ్యాప్తంగా పేదరిక రేఖకు దిగువ ఉన్న 20% కుటుంబాలను గుర్తించి, వారికి స్కిల్ ఆధారిత మార్గదర్శకత్వం లేదా ఆర్థిక సహకారం అందించేందుకు అవకాశమిస్తోంది.

**మార్గదర్శి విధానం :** మార్గదర్శిగా ఎవరైనా తమకు తెలిసిన కుటుంబాన్ని పోర్టల్ లో ఎంపిక చేసుకోవచ్చు. స్కిల్ శిక్షణ, విద్యా మార్గదర్శకత్వం లేదా ఆర్థిక సహాయం %–% ఏదైనా విధంగా సహకరించవచ్చు. ప్రతి మార్గదర్శికి ప్రొఫైల్ ఉంటుంది. పబ్లిక్ ఇంట్రెస్ట్... జిల్లాలో ఉన్న పూర్వ విద్యార్థులు, ఇతర పట్టణాల్లో స్థిరపడినవారు కూడా తమ ఊరిలో ఉన్న కుటుంబాలకు మార్గదర్శకులు కావచ్చు. తల్లికి వదనం ..కు సంభందించి జిల్లాలో ఇప్పటివరకు 14,703 ఫిర్యాదులు అందాయని, అందులో 10,803 ఫిర్యాదులను పరిష్కరించామని మిగిలిన 3,900 మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామన్నారు. జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ.. పిటిఎం కార్యక్రమానికి అన్ని మండలాల్లో పోలీస్ శాఖ సహకారంతో భద్రతా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఐపీఆర్వో వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

## అర్హులైన వారందరికీ ఇంటి పట్టా...
# మంజూరు చేయండి

గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు అర్బన్ ఏరియాలో 2 సెంట్లు.

ఇంటి పట్టా మంజూరు కొరకు అనుకువైన ప్రాంతాలను గుర్తించండి.

ఆదోని డివిజన్ లో 4,540 దరఖాస్తులు.ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**ఆదోని/జూలై,05,టుడే పల్లెసాక్షి :** అర్హులైన ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం మంజూరు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు పేర్కొన్నారు. శని వారం ఆదోని సబ్ కలెక్టర్ వారి కార్యాలయంలో ఆదోని డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు మరియు మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులతో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...ఇప్పటి వరకు ఇంటి పట్టా కొరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని దరఖాస్తులు అర్హులు ఉన్నారు అని ఆరా తీశారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలాన్ని అర్హులైన వ్యక్తులకు ఇంటి పట్టా రూపంలో మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలనే దృష్టితో, అనుకూలమైన స్థలాలను వెంటనే గుర్తించి, అవసరమైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అధికారులు న్యాయంగా, పారదర్శకంగా, అర్హతల ప్రమాణాలు పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి అందేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సూచించారు. ఇంటి స్థలం లేని పేద కుటుంబాలకు భద్రత కలిగిన నివాసం కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం మేరకు ప్రతి ఒక్క అర్హునికి స్థలం మంజూరు చేయాలి అని తెలిపారు.ఆదోని డివిజన్ పరిధిలో ఇప్పటి వరకు మొత్తం 4,540 దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును పూర్తి స్థాయిలో వెరిఫికేషన్ చేయాలని, అర్హత లేని దరఖాస్తులను తిరిగి పరిశీలించి సక్రమమైన రిపోర్ట్ రూపొందించాలని సంబంధిత తహశీల్దార్లకు సూచించారు. డివిజన్‌లో అత్యధికంగా ఆదోని రూరల్ 551, ఆదోని అర్బన్ 2,256 దరఖాస్తులు నమోదయ్యాయని పేర్కొన్నారు. వీటన్నిటికీ




సమగ్రంగా పరిశీలన జరిపి, అర్హులను ఖరారు చేయాలని ఆదోని తహశీల్దార్‌ను ఆదేశించారు. ఇతర మండలాలతో పోల్చితే, పెద్ద కడబూరు మండలంలో కేవలం 31 దరఖాస్తులు మాత్రమే వచ్చినట్టు గుర్తించి, దరఖాస్తుల సంఖ్య తక్కువగా ఉండటానికి గల కారణాలను తెలుసుకోవాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. అర్హులైన ప్రతి వ్యక్తికి ఇంటి పట్టా మంజూరు చేసే ఉద్దేశంతో, పత్రిక ప్రకటనలు విడుదల చేసి ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైన చర్యలు తీసుకుని, అర్హులను గుర్తించి, నిబంధనల మేరకు పట్టాలు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.హైకోర్టు ఆదేశాల మేరకు నీటి వనరులు,చెరువులపై అక్రమ నిర్మాణాలు లేకుండా చూసుకోవాలని, వాటర్ బాడీస్ పరిరక్షణపై ఇప్పటికే హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (%లా%) ఉన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు నిరంతరం నివేదికలు పంపించాలని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు ఆదేశించారు. ఆదోని డివిజన్ పరిధిలోని ఆదోని, కోసిగి, కౌతాళం, గోనెగండ్ల మండలాలలోని వాటర్ బాడీస్ పై తనిఖీలు నిర్వహించి, అక్రమ కట్టడాలు ఉన్న ప్రాంతాలను గుర్తించి, వెంటనే తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఇరిగేషన్ ఎల్.ఎల్.సి పరివాహక ప్రాంతాల్లో సమన్వయంగా వ్యవహరించాలని, ఇరిగేషన్ అధికారుల సహకారంతో తనిఖీలు ముమ్మరంగా చేపట్టి, చెరువులపై అక్రమ కట్టడాలను తొలగించి పూర్తిస్థాయి నివేదికలను వెంటనే సమర్పించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అలాగే, కార్పొరేషన్, మున్సిపాల్టీ, పంచాయతీ ప్రాంతాల్లో నీటి వనరుల ఉన్న ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు అనుమతులు ఏవీ ఇవ్వరాదని సంబంధిత అధికారులకు సబ్ కలెక్టర్ గారు స్పష్టం చేశారు.వచ్చేవారం నుండి మండలాలలో విస్తృతంగా పర్యటన ఉంటాయని, ప్రతి మండలంలో పి జి ఆర్ ఎస్ గ్రీవెన్స్, సీఎంఓ గ్రీవెన్స్, మొదలగు రెవెన్యూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించే దిశగా చర్యలు ఉంటాయని వీటి అనుగుణంగా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై కృషి చేయాలని,సబ్ కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి కె.వసుంధర , మున్సిపల్ కమిషనర్ కే. కృష్ణ, డివిజన్ లోని తహశీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు...

## గ్రామస్థాయి కమిటీలతో వైకాపాని
# బలోపేతం చేద్దాం.!

మండల పార్టీ అధ్యక్షుడు-నర్సిరెడ్డి

**బెల్లంకొండ జులై 5,పల్లె సాక్షి,** గ్రామస్థాయి కమిటీలతో వైకాపా పార్టీని మరింత బలోపేతం చేద్దామని వైకాపా నూతన మండల పార్టీ అధ్యక్షుడు అన్నపురెడ్డి నర్సిరెడ్డి పేర్కొన్నారు.మండల పార్టీ నూతన బాధ్యతలు చేపట్టిన అనంతరం బెల్లంకొండ అడ్డ రోడ్డు వద్దనున్న శ్రీ కోళ్ళూరు ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి మండల నలుమూలల నుండి నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ పలు అనుబంధా సంఘాల అధ్యక్షులను ఏర్పాటు చేయటం జరిగిందని త్వరలో గ్రామా స్థాయి కమిటీలను గ్రామ నాయకులు కార్యకర్తలతో కలిసి ఏర్పాటు చేద్దామని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం ప్రతి గ్రామంలో కార్యకర్తలు నాయకులు కలిసి వారి ఆదేశాల మేరకు కమిటీ లను ఏర్పాటు చేసుకుందామని దీనిని ప్రతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైనికులు సహకరించాలని కోరారు.






**పిలువలేదనుకోవద్దు..** వైకాపా మండలంలో చేపడుతున్న అన్ని కార్యక్రమాల్లో నాయకులు కార్యకర్తలు తప్పక హాజరు కావలసిందిగా కోరుతున్నాం. ఎవ్వరు కూడా పార్టీ కార్యక్రమాలకు పిలవలేదు.అనుకోవద్దని ఈ పార్టీ మన అందరి పార్టీ అని ఏ కార్యక్రమం చేసిన పార్టీ కోసమేనని పార్టీ కార్యక్రమాల్లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైకాపా మండల నాయకులు చన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి నాయకులు మర్రి ప్రసాద్ రెడ్డి భద్రయ్య సాయిరెడ్డి ఎస్సీ సెల్ కన్వీనర్ చిన్నబాబు ఎస్టీ సెల్ కన్వీనర్ రామాంజనేయలునాయక్ మాజీ సర్పంచ్ మహమ్మద్ షరీఫ్ న్యూ చిట్యాల సర్పంచ్ నరసింహ నాయక్ ఎంపీటీసీలు సర్పంచులు వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ మరణం పై త్రీ మ్యాన్ కమిటీ విచారణ

గుండం రాజు పల్లె ఎస్టి కాలనీ,

**బద్వేలు, జూలై : 05: పల్లె సాక్షి ప్రతినిధి** బద్వేలు మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అనంత రాజపురం సచివాలయం పరిధి లోని గుండంరాజుపల్లె ఎస్ టీ కాలనీ నందు 29వ తేదీన పామూరు పెంచలమ్మ మాతృ మరణము జరిగిన విషయం తెలిసిందే. ఈ మరణంపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు త్రీ మ్యాన్ కమిటీ వేయడమైనది ఈ కమిటీ నందు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కడప డాక్టర్ శశిభూషణకుమార్ రెడ్డి, రాష్ట్రీయ బాలుర సురక్ష కార్యక్రమం ప్రోగ్రాం ఆఫీసర్ కడప డాక్టర్ రమేష్,డిప్యూటీ జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ బద్వేల్ అధికారి డాక్టర్ మల్లేష్ లు శనివారం విచారణ అధికారులుగా హాజరై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొటిగారిపల్లె మెడికల్ ఆఫీసర్ కమిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలను మరియు సామాజిక ఆరోగ్య కేంద్రము సూపర్నెట్ మరియు ప్రైవేటు హాస్పిటల్లో డాక్టర్స్ ను విచారించడమైనది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పోగ్రామ్ ఆఫీసర్స్ మాట్లాడుతూ ఇంటి వద్ద కానప్పుడు చాలా ప్రమాదకరము 108 ను ఉపయోగించుకొని ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరియు, ప్రైవేట్ ఆస్పత్రి నందు కాన్పు కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా స్టాప్ గర్భిణీ స్త్రీల యొక్క సర్వీసెస్ ఎప్పటికప్పుడు తెలుసుకొని సురక్షిత కాన్పులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంత ఉందన్నారు, ఈ కార్యక్రమంలో తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపర్డెంట్ మరియు వైద్యాధికారులు అనంతరాజపురం సచివాలయం ఏఎన్ఎం, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## 344 కౌలు కార్డులు అందజేత

**ఉయ్యాలవాడ, జూలై 5:( టుడే పల్లె సాక్షి)** మండలంలో 1195 మంది కౌలు రైతులకు కార్డులు మంజూరు చేయవలసి ఉండగా ఇప్పటివరకు 344 కార్డులు అందజేసినట్లు తహశీల్దార్ సువర్ణాదేవి శనివారం తెలిపారు. కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందాలన్నారు. కౌలు రైతులు అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంట దిగుబడులకు మద్దతు ధర వంటి పథకాలు పొందాలంటే కౌలు కార్డులు కలిగి ఉండాలని ఆమె స్పష్టం చేశారు.

## భక్తి శ్రద్ధలతో మొహరం పండుగ

**వెల్దుర్తి జులై 5 పల్లె సాక్షి )** మండలంలో మొహరం వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ముస్లింలు ఈ నెలలో మొదటి నెల మరియు ఇది నూతన సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది ఈనెల ముఖ్యంగా 10వ రోజున అమరులైన హుస్సేన్ అనుచరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ శోక దినముగా పాటిస్తారు. మొహరం పండుగను తెలుగులో పీర్ల పండుగ షియా తెగ వాళ్ళు ఈ పండుగను పాటిస్తారు దైవ భక్తి మహమ్మద్ ప్రవక్త మనుమల్లు అసలు హుస్సేన్ వీరమరణాన్ని గుర్తు చేసుకుంటూ అమరులైన వారు ప్రతి సంవత్సరము పీర్ల పండుగలా జరుపుకుంటారు. ఈ పండుగ ముస్లింలు మరియు హిందువులు కలిసి జరుపుకునే పండుగ రోజు పెద్ద సరిగద్దు పీర్ల స్వాములు ఊర్లోకి వీధిలో గుండా తిరుగుతారు పీర్ల పండుగ హిందువులు పండుగలా జరుపుకుంటారు. స్వాములవారికి కందూరు కూడా చేస్తారు



## బద్వేలు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం అయినా
# ఎస్సీల అభివృద్ధి ఎక్కడ?

**బద్వేలు, జూలై :05: పల్లె సాక్షి ప్రతినిధి :** అగ్రకులాల ఆధిపత్యంలో మగ్గిపోతున్న ఓ దళితుడా వాటినుండి విముక్తి పొందాలంటే పోరాటమేనీఆయుధం కావాలని దళిత




గిరిజన జేఏసీ బద్వేలు డివిజన్ అధ్యక్షుడు ముత్యాల ప్రసాదరావు,ప్రధానకార్యదర్శిగుడిమే బాలస్వామి,ఎస్సి ఎస్టీ రాయల సీమ అధ్యక్షుడు మానవ హక్కుల సంఘంనేత జెవిరమణ,సి.ఓబయ్య ఎంఈఎఫ్ జిల్లానాయకులు ఈశ్వరయ్య,సీపీఐ మండల కార్యదర్శి రవి కుమార్, సునీల్ కుమార్ లు పేర్కొ న్నారు.పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ భవనంలో దళిత గిరిజ న జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూబద్వేలు నియోజకవ ర్గంలో ఎస్సి రిజర్వుడు అయి 25 సంవత్సరాలు అవిడుతున్నా నేటికి గెలిచిన ఎమ్మెల్యేలు అగ్రకులాల భూర్జువ పార్టీలకు అమ్ముడుపోయి బానిసలుగా మారిపోయారని,వారికి దళితులంటే ఎవరు,వారి అభివృ ద్ధి ఎలావుందీ అనేది ఇప్పటికి తెలి యదన్నారు.వీరికి రాజకీయం తప్ప అభివృద్ధి అనేది తెలియదన్నారు. దీంతో ఓసి ల పెత్తనం పెరిగిపోయి దళితులపై వివక్ష చూపుతూ నిరా దరణకు గురిచేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులుఎన్.నారాయణ, టీడీపీ ఎసి సెల్ జిల్లా అధ్యక్షుడు బండి ఓబులేసు,దళితవేదిక నాయ కులు బింగి ఓబులేసు, జయరాజు, లక్ష్మీ,ముత్యాలచెంద్రాయుడు, రాజు,దళిత నాయకులు తదిత రులు పాల్గొన్నారు

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా బూత్ కమిటీ కార్యదర్శిగా
# మోనే నారాయణ నియామకం

**ఎమ్మిగనూరు, జూలై 5: పల్లె సాక్షి :** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా బూత్ కమిటీ కార్యదర్శిగా ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన 5వ వార్డు నాయకులు శ్రీ మోనే నారాయణ నియమితులయ్యారు. పార్టీ అధినేత, ప్రజానాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు డా. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, పార్టీ సీనియర్ నేతలు శ్రీ బుట్టా శివనీలకంఠ , రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ నేతృత్వంలో ఈ నియామకం జరిగింది.ఈ బాధ్యతకు మోనే నారాయణ గారిని ఎంపిక చేయడంలో జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్ పాత్ర పోషించారు.పార్టీ నిర్మాణాన్ని బూత్ స్థాయి నుంచి గట్టి చేయాలనే లక్ష్యంతో నిష్ఠాభక్తులతో పని చేసే నాయకులను ముందుకు తీసుకువచ్చే క్రమంలో మోనే నారాయణ ఈ నూతన పదవికి ఎంపిక కావడం గర్వకారణంగా ఉంది.ముందు నుంచి పార్టీ పట్ల అత్యంత నిబద్ధతతో, సమర్థవంతమైన కార్యకర్తగా నిలిచిన నారాయణ , స్థానికంగా ప్రజలకు సుపరిచితులు. సామాజికంగా, రాజకీయంగా క్రమశిక్షణతో పాటు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసే తీరు ఆయనకు విశేషమైన గుర్తింపు తీసుకువచ్చింది.ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ%ొ% "బూత్ కమిటీ కార్యదర్శిగా నియమితులైన మోనే నారాయణ పార్టీ అధికారాన్ని గ్రామ స్థాయిలో ప్రజల మధ్యకు తీసుకెళ్లేలా నూతన ఉత్సాహంతో పనిచేయాలి. బూత్ స్థాయిలో కార్యకర్తలను చైతన్యపరచి, ఎన్నికల ప్రణాళికలను విజయవంతంగా అమలు చేసే బాధ్యత నారాయణ గారిపై ఉంది," అని పేర్కొన్నారు.అయనకు ఈ పదవి లభించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా మోనే నారాయణ మాట్లాడుతూ "నాపై నమ్మకం ఉంచి ఈ పదవికి నన్ను ఎంపిక చేసిన పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారికి, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివనీలకంఠ కి, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ కి,జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె.శివ ప్రసాద్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి ఆశయాలను నెరవేర్చేందుకు, పార్టీ బలపాటుకు నా వంతు కృషి శక్తివంచన లేకుండా కొనసాగిస్తాను," అని వెల్లడించారు.



# అభివృద్ధి చెయ్యాలంటే తెలుగుదేశం పార్టీ

పంచాయతీలో భారీగా నిధులు స్వాహా

**వెల్దుర్తి జులై 5 పల్లె సాక్షి)** వెల్దుర్తిలో శనివారం తెలుగుదేశం కార్యాలయంలో మరియు వెల్దుర్తి తెలుగుదేశం సీనియర్ నాయకులుజ్ఞానేశ్వర్ గౌడ్ ఇంటిదగ్గర మీ దగ్గర సమావేశం నిర్వహించినారు. తెలుగుదేశం మాజీ ఎంపీపీ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వెల్దుర్తి తెలుగుదేశం నాయకుల పై వైసిపి మండల మండల కన్వీనర్ రవి రెడ్డి అర్థం లేని మాటలు మాట్లాడినాడు . తెలుగుదేశం నాయకులపై బురద చల్లారు తెలుగుదేశం నాయకులు అందరూ కలిసిమెలిసి ఉన్నారు వారి ఇష్టం వారిదే ఎన్నో రకాలుగా ఆ ప్రెస్ మీట్ లు ఇస్తుంటారు. వారి ఇష్టం వారిదే వైసీపీ నాయకులు మంచినీటి సమస్యపై అవాకులు క్షవాకులు పేలుతున్నారు. అవన్నీ ఇంకేం కాదు. సమస్య పరిష్కారానికి 12 లక్షలు వేస్తున్నాం. సమస్య పరిష్కారం అవుతుంది. వైసిపి సర్పంచ్ పై అనుచిత వ్యాఖ్యలు సుబ్బరాయుడు చెయ్యలేదు. మంచి నీటి పైప్ లైన్ పగలగొట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీసులకు పట్టిస్తాం అని తెలిపారు అది వక్రీ %శీ%చ్చిన వైసిపి నాయకులు, పంచాయతీ ఆఫీసులో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి నాలుగు సంవత్సరాల నుండి 8 మంది లేబర్ జీవితం వారు పని చేయకుండా జీతం





రాసుకొని తింటున్నారు. ఇంకా చాలా బిల్లులు పనిచేయకుండా రాసుకొని బిల్లులు చేసుకుంటున్నారు.. పంచాయతి నిధులు స్వాహా చేస్తున్నారు పంచాయతీ నిధులతో గ్రామంలో రోడ్లు వేస్తున్నారు, గ్రామపంచాయ తీర్మానం మరియు అధికారుల పర్యవేక్షణ లేకుండా రోడ్లు వేసేటప్పుడు ఒక అధికారి కూడా లేకుండా ఇష్టారాజ్యంగా రోడ్లు వేస్తున్నారు. ఇదెక్కడి న్యాయం అధికారులు లేకుండా రోడ్డు వేస్తే ఇలాగా నాసిరకంగా వేస్తున్నారా లేక పతులాగా వేస్తున్నారా, అది అధికారులు ఉంటే కదా తెలిసేది. సర్పంచ్ భర్త ఇష్టారాజంగా రోడ్లు వేస్తున్నారు. అంత వారి ఇష్టమేనా అని జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. తెలుగుదేశం కార్యాలయంలో తెలుగుదేశం నాయకులు సుబ్బరాయుడు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బలరాం గౌడ్ రమాకాంత్ రెడ్డి తెలుగుదేశం నాయకులు సుధాకర్ గౌడ్ వారుమాట్లాడుతూ వైసిపి నాయకులు ఇస్తా రాజ్యాంగ మాట్లాడుతున్నారు. తెలుగుదేశం నాయకులపై అనుచిత వ్యాఖ్యలు అబద్ధాలు రెచ్చగొట్టే మాటలు మాట్లాడుతున్నారని పంచాయతీ వారు ప్రజలకు మంచినీళ్లు ఇవ్వమంటే ఏవేవో మాట్లాడుతున్నారు. ప్రజా సమస్యలు మంచినీటి సమస్య పరిష్కరించలేని సర్పంచ్ తెలుగుదేశం వారిపై మాట్లాడు మంచిది కాదని వారన్నారు. ఈ కార్యక్రమంలో బజాజ్ మాజీజడ్పిటిసి ఐజయ్య కలగొట్ల సర్పంచ్ మద్దిలేటి ఆనందు మల్లికార్జున రాజేష్ సంఘం నాయకుడు మహేష్ అనకల కిట్టు నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు

APTEL 2022 / 16169
టుడే పల్లె సాక్షి
కర్నూలు
నంద్యాల

## 22న కర్నూలు జిల్లాలో జరగబోయే డిఈఎఫ్ "దివ్యాంగుల సాధికారత ఫోరం" ఆవిర్భావ సభను జయప్రదం చేయండి.!

**రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, అధ్యక్షులు బి సి నాగరాజు.**

**ఎమ్మిగనూరు జూలై 5 పల్లె సాక్షి** పట్టణంలోని మండల ఆఫీసు ఆవరణలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం"(డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా




మాట్లాడుతూ నిన్న విజయవాడ లోని ప్రెస్ క్లబ్ లో "టిడిపి దివ్యాంగుల విభాగం" రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలా జోగిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీఏ కూటమికి "దివ్యాంగుల ధన్యవాద సదస్సు" ను నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల సమాఖ్య ముఖ్య హాజరు కావడం జరిగింది, ఈ సమావేశంలో రాష్ట్ర డిఈఎఫ్ గౌరవాధ్యక్షులు మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు, అధ్యక్షులు బి సి నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నడం జరిగిందని ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగుల ఐక్య సంఘాల వేదిక గౌరవాధ్యక్షులు గా మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు గారిని ఎన్నుకోవడం జరిగిందని అదేవిధంగా ఈ నెల మంగళవారం 22వ తేదీన "శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం" లో జరగబోయే "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) ఆవిర్భావ దినోత్సవ సభ కు సంబంధించిన వాల్ పోస్టర్లు ను ఆవిష్కరించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొంటున్నారని మరియు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ దివ్యాంగుల సంక్షేమ సేవా సంఘాల ముఖ్య నాయకులు అలాగే జిల్లాలోని అందరూ దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని తెలిపారు. కావున ఈ మీటింగ్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె. ఈరన్న, ఉపాధ్యక్షులు కమతం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాయ్ మాధవరావును బుజ్జగించిన ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

**నందవరం,(పల్లెసాక్షి,జూలై 5:** గత పది నెలల నుండి తెలుగుదేశం పార్టీకి ఎమ్మెల్యే బీవీ జగనేశ్వర్ రెడ్డికి దూరంగా ఉన్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయి మాధవరావు






సుపరిపాలన తొలి అడుగు పర్యటనలో భాగంగా శనివారం ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి దేశాయ్ మాధవరావు ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుని బుజ్జగించడం జరిగిందని దేశాయ్ వర్గం వారు తెలిపారు. అలాగే మండలంలో మంచి పేరున్న నాయకుడుగా దేశాయ్ మాధవరావు ఉన్నారని తెలుసుకోవడంతో ఎమ్మెల్యే బీవీ మంత్రాలు జరిపి అసంతృప్తిని చల్లబడేటట్లు చేశారన్నారు.

## వైసీపీ నుండి 30 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

**బద్వేలు, జూలై : 05: పల్లె సాక్షి ప్రతినిధి :** పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని బద్వేలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ,




సమన్వయకర్త రితీష్ రెడ్డి అన్నారు. కాశినాయన మండలం లోని సావిశెట్టిపల్లె గ్రామంలో శనివారం సూపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారికి స్థానిక నాయకులు ఘాన స్వాగతం పలికారు.ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించాలనేదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి వర్గీయులు వైసీపీ నుండి టిడిపిలోకి 30 కుటుంబాలను కండువా కప్పి ఆహ్వానించారు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచే వైసీపీ నుండి టిడిపిలోకి చేరారని వారన్నారు. వారు మాట్లాడుతూ ప్రతి గ్రామం సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రతి నాయకుడు కార్యకర్త ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో గ్రామాలు ఎటువంటి అభివృద్ధి చెందలేదన్నారు.. ప్రతి కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రతి గ్రామంలో టీడీపీ జెండాలు ఎగరవెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నౌలేకల్ గ్రామంలో హసేన్ హుస్సేన్ తాత.. పెద్ద సరగేస్ సావారి...!!

### వేకువ జాము నుండే పెద్ద ప్రజలు మధ్యలో సావారి సరిగెస్...

### జనసంద్రంలో హసేన్ హుస్సేన్ తాత సరగెస్.. చిన్న తిక్కన్న తాత..!!

**పెద్దకడబూరు జూలై 05 (పల్లెసాక్షి ):** పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో భక్తుల పాలిట కొలిచే హసేన్ హుస్సేన్ సావారీని చిన్న తిక్కన్నతాత శనివారం రాత్రి 1:00గంటి నుండే హసేన్ హుస్సేన్ తాత సరిగెస్ ను ప్రత్యేక పూజల ద్వారా జరుపుకుంటా మని శనివారం చిన్న తిక్కన్న తాత తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ గత 28 సంవత్సరాలు నుండి హసేన్ హుస్సేన్ తాతకు పూల మాలలు మోసేవారని తెలిపారు.శనివారం ఉదయం 4:00గంటల నుండి నౌలేకల్ గ్రామంలోని పురవీధుల గుండా కాలనీలో హసేన్ హుస్సేన్ తాతను తమ భుజాలపై మోసుకొని గ్రామ ప్రజల మధ్య అత్యంత భక్తిశ్రద్ధలతో దేవుడు తిరుగుతాడని తెలిపారు.







**హసేన్ హుస్సేన్ తాత ప్రత్యేకత...** హసేన్ హుస్సేన్ తాతను,చిన్న తిక్కన్న తాత గత 6 సంవత్సరాల నుంచి ఆనవాయితిగా పట్టడం జరుగుతుందని తెలిపారు.మా తండ్రి అయినటు వంటి ఇస్వి దూద్ పిరా తాత నుంచి ప్రత్యేక ప్రదక్షిణల ద్వారా తమకు సంక్రమించడం జరిగిందని అన్నారు.అలాగే గ్రామ భక్తులు అలాయ్ చుట్టూ దప్పు వాయిద్యాలతో సంబరాలు చేసుకోవడం జరుగుతుందని అన్నారు. దాదాపుగా జనసంద్రం అధిక సంఖ్యలో తాతతో పాటు బయలుదేరుడంతో చాలా విశేష మని తెలిపారు.వీధులు తిరిగిన అనంతరం హసెన్ హుస్సేన్ తాత తన మసీదులో కూర్చునేటిపాటికి దాదాపు 8:00 గంటల పై గా సమయం పదుతుందని చిన్న తిక్కన్న తాత తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ గౌడ్,వైస్ సర్పంచ్ అనుమప్ప,చిన్న తిక్కన్న తాత, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల విషయంలో కోర్టు ఆదేశాలను... లెక్క చేయని రెవెన్యూ అధికారులు...?

### ఇంటి పట్టాలు పొందిన బాదితుల ఆవేదన

**పెద్దకడబూరు,జూలై 05 : (పల్లెసాక్షి ):** ఇంటి పట్టాలు విషయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు ఆదేశాలను సంబంధిత అధికారులు లెక్కచేయడం లేదని పెద్దకడబూరుకు చెందిన బాధితులు కోరి నరసింహులు, పూజారి కృష్ణమూర్తి,లక్ష్మన్న, కోరి లింగన్న ఆరోపించారు. శనివారం పెద్దకడబూరు లోని ప్రెస్ క్లబ్ నందు విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పెద్దకడబూరు గ్రామంలోని సర్వే నెంబర్ 258 లో గ్రామ కంఠం నందు కురువ పార్వతి, కోరి నరసింహులు,పూజారి నరసమ్మ,కోరి లింగన్న అనే నలుగురికి గత 15 ఏళ్ల క్రితం స్తానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి ఇంటి పట్టాలు జారీ చేసినట్లు తెలిపారు.అయితే గ్రామ కంఠం ఆనుకొని ఉన్న కురువ సోదరులు కొందరు సదరు ప్రభుత్వ స్థలంలో శ్రీ భక్త కనకదాసు విగ్రహంతోపాటు కురువ కమ్యూనిటీ భవనం నిర్మించాలని స్థలాన్ని దౌర్జన్యంగా ఆక్రమించే ప్రయత్నం చేశారని వెల్లడించారు.ఇంటి పట్టాలు పొందిన తాము గుడిసెలు కూడా నిర్మించుకున్నామని తెలిపారు. అధికారులు, రాజకీయ నాయకులతో ఒత్తిడి చేయించి మూడు కొట్టాలను






తొలగించారని తెలిపారు. బాదితులమైన మేము దీనిపై హైకోర్టును ఆశ్రయించామని చెప్పారు.సర్వే నెంబర్ 258లోని గ్రామ కంఠం స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని,ఆ స్థలంలో మంజూరు చేసిన ఇంటి పట్టాలపై విచారణ చేసి న్యాయం చేయాలని హైకోర్టు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. హైకోర్టు జారీ చేసిన ప్రతిని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి అందజేశామన్నారు.అయినా తహసీల్దార్ పట్టించుకోక పోవడంతో తమకు ఇంటి పట్టాలు జారీ చేసిన స్థలంలో కొందరు అధికార పార్టీ బలంతో నాప బండలు పాతినారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలను లెక్కచేయని అధికారులు పేదలకు ఏమి న్యాయం చేస్తారని వాపోయారు.ఇప్పటికైనా తహసీల్దార్ స్పందించి హైకోర్టు సూచనల మేరకు మేరకు తమకు న్యాయం చేయాలని బాదితులు మొరపెట్టుకున్నారు.

**....వివరణ....** ఈ విషయంపై తహసీల్దార్ గీతా ప్రియదర్శినిని వివరణ కోరగా సదరు స్థలంపై హైకోర్టు నుండి తమకు ఎటువంటి ఉత్తర్వులు అందలేదన్నారు.అయితే కోరి నరసింహులు సదరు స్థలంపై హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని ప్రతిది అందజేశారని,ఇంటి పట్టాల మంజూరుపై విచారణ చేయాలని ఆర్ఐ జెర్మియాను ఆదేశించినట్లు వెల్లడించారు.విచారణ నివేదిక అందిన తర్వాత చర్యలు తీసుకుంటామని తెలిపారు

## పెద్దకడబూరులో గుమటయ్య పీర్ల పెద్ద సరిగేస్...!!

### హసేన్ హుస్సేన్ తాత... బడే సాబ్ తాత...మొహరం సందర్భంగా ప్రత్యేక సదివింపులు









**పెద్దకడబూరు,జూలై 5 : (పల్లెసాక్షి ):** మొహర్రం వేడుకలలో భాగంగా శనివారం పెద్దకడబూరు గ్రామంలో కొలువుదీరిన పీర్లు హసేన్ హుస్సేన్ గుమటయ్యకు ఉసేన్ సాబ్ తాత,బడేసాబ్ తాతా ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక సదివింపులు మరియు పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బడే సాహెబ్ తాత గత కొన్ని సంవత్సరాల నుండి గుమిటీలయ్య తాతను పట్టేవాని అని అన్నారు. అయితే నా కుమారుడు అయినటువంటి హుసెన్ సాబ్ కు గత కొన్ని సంవత్సరాల నుండి నా నుండి సంక్రమించడం జరిగిందని అన్నారు.గ్రామ చావిడి సమీపంలో కొలువైన పీర్లు గుమటయ్యకు సదివింపులు గావించేందుకు భక్తులు క్యూలో నిలుచున్నారు.ఆదివారం తెల్లవారుజామున గుమటయ్య నడిచేటందుకు అవసరమైన అగ్నిగుండంను భక్తులు సిద్ధం చేశారు. తెల్లవారుజామున 4:00 గంటల నుంచి పీర్లు గుమటయ్య తమ భుజాలపై మోసుకొని గ్రామంలోని భక్తుల ఇళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు అందుకుంటారు.గ్రామ పురవీధుల గుండా ఊరేగుతూ పెద్ద మసీదు వద్దకు చేరుకొని అక్కడ సిద్ధం చేసిన అగ్నిగుండంలో వేలాది భక్తుల సమక్షంలో నడిచి విస్మయ పరుస్తారు.పీర్లు గుమటయ్యతోపాటు కొంత మంది భక్తులు సైతం అగ్నిగుండంలో నడవడం ప్రత్యేక విశేషంగా చెప్పవచ్చును.భక్తుల పాలిట కొంగు బంగారంగా పీర్లు గుమటయ్య వెలుగొందుతున్నారు. యధా స్థానానికి కూర్చున్నప్పటికీ దాదాపు 8:గంటల పైగా సమయం పడుతుందని వారు తెలియజేశారు. సాయంత్రం 4:గంటలకు పీర్ల దేవుళ్ళు అత్యంత భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి ఊరేగింపుగా వెళుతారని తెలిపారు.

APTEL 2022 / 16169

టుడే పల్లె సాక్షి

కర్నూలు నంద్యాల

# సర్వ శిక్ష అభియాన్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

**9 దేశవ్యాప్తసమైన జయప్రదం చేయండి- సిఐటియు**

**ఎమ్మిగనూరు : జులై 5 పల్లె సాక్షి** సర్వ శిక్ష అభియాన్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి రాముడు, ఎస్ ఎస్ ఎ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈ రంగన్న గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం సిఐటి ఆధ్వర్యంలో సర్వ శిక్ష అభియాన్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగ సంస్థలు సర్వ శిక్ష అభియాన్ నందు కీలకపాత్ర వహిస్తూ పనిచేస్తున్న సర్వ శిక్ష అభియాన్ కార్మికుల వేతనాలు కేవలం 17 వేల రూపాయలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది కానీ వీరు రెగ్యులర్ ఉద్యోగుల తో పాటు సమానంగా పనిచేస్తున్నప్పటికీ వేతనాల్లో అసమానతలు ఉన్నాయని అందుకు వీరిని రెగ్యులర్ చేయాలని అంతవరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని పిఎఫ్ పిఎఫ్ ఈఎస్ఐ మెడికల్ సెలవులు వారసత్వ హక్కు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యారంగంలో అనేక పనులు చేస్తున్నారని వీరికి డి ఏ లు గాని ఇంక్రిమెంట్లు గానీ కరువు బత్యం ఇవ్వటం లేదని తెలిపారు అనంతరం దేశవ్యాప్త సమ్మె పోస్టర్లు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నాగరాజు విజయ్ శ్యామ్ జయన్న జయరాముడు కాద్రి రాజు శ్యామల జ్యోతి అనురాధ శోభ రాణి రమీజా వసుంధర రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారికి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం వలన పూర్తిగా దెబ్బతిన్న ఎమ్మిగనూరు - కోసిగి ప్రధాన రహదారి**

**సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న**

**ఎమ్మిగనూరు జూలై 5 పల్లె సాక్షి** : ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలు మయంతో అధ్వానంగా తయారైందని, తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు కోసిగి ప్రధాన రహదారికి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం .సత్యన్న డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని ఎమ్మిగనూరు – కోసిగి రహదారిలోని పెద్ద గొల్ల దొడ్డి వద్ద స్థానిక గ్రామస్తులతో, వాహనదారులతో కలిసి గుంతలమయంగా ఉన్న రోడ్డులో వరి నాట్లు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ ఎమ్మిగనూరు నుండి కోసిగి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంతో ఏర్పడి అద్వానంగా తయారైందని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రావణమాసం సమీపిస్తున్న తరుణంలో ఉరుకుంద క్షేత్రానికి ప్రధాన రహదారి అయిన ఈ రోడ్డు చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉందని,ఎక్కువగా రోడ్డు ప్రమాదంలో జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే ఈ రహదారికి మరమ్మతులు చేపట్టి నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రధానంగా ఈ రహదారిపై కమ్మలదిన్నె, మురివిణి,కోసిగి గ్రామానికి వెళ్లే వాహనదారులు తీవ్ర నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్డుని నేటి వరకు మరమ్మత్తులు చేయించడంలో ఆర్ అండ్ బి అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. గ్రామాల నుండి ఈ రోడ్డుపై అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనంలో గర్భిణీ స్త్రీలు రావడానికి కూడా రెండు గంటల సమయం పడుతుంది అంటే రోడ్డు ఎంత దెబ్బతిని ఉన్నదని అధికారులు ,ప్రజా ప్రతినిధులు ఆలోచించాలని తెలిపారు. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఉన్నతాధికారులు రోడ్డుపై దృష్టి సారించి వెంటనే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బాలరాజు,బాబు, ఏఐకెఎంఎస్ నాయకులు ఆంజనేయులు, ప్రసాద్,నరసన్న, రామంజి, బుడ్డన్న,మరియు గ్రామస్తులు, వాహనదారులు పాల్గొన్నారు.




# నిరాశ్రయుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

**బద్వేలు, జూలై: 05: పల్లె సాక్షి ప్రతినిధి** డాక్టర్ దాసరి శ్రీను హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శనివారం బద్వేలు పట్టణంలోని ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రయంలో ఉన్న అనాధ వృద్ధులకు, వికలాంగులకు, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవికుమార్ మాట్లాడుతూ, డాక్టర్ దాసరి శ్రీను హాస్పిటల్ వైద్యులైన, డాక్టర్ దాసరి ధరణి ఇంద్రనీలమని( ఎంబిబిఎస్, ఎండి, ఫిజీషియన్) మరియు డాక్టర్ భరణి శ్రీ హంసిని (ఎంపీటీ, డి పి టి , ఎమ్ఐ ఏపీ ) వారి ఆధ్వర్యంలో, ఆశ్రయం ఉన్నటువంటి వృద్ధులను వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని, బీపీ షుగర్ మరియు సాధారణ వ్యాధులకు ఉచిత వైద్యాన్ని అందించి, నాణ్యమైన మందు లను ప్రతి ఒక్కరికి అందించడం. అదేవిధంగా వారికి ఆరోగ్యం పట్ల పలు రకాల సూచనలు వ్యక్తిగత శుభ్రత గురించి సలహాలు ఇస్తూ, ఇక్కడ ఉన్నటువంటి వృద్ధులను ప్రేమతో ఆప్యాయతతో పలకరిస్తూ, మెరుగైన వైద్యం అందించినందుకు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దాసరి శీను మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క సంవత్సరంలోనే ఎక్కువ హామీలు అమలు చేసి మంచి పరిపాలన అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి**

**నందవరం, పల్లె సాక్షి, జూలై 5:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోనే మంచి పరిపాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు నియోజవర్గ ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పిలుపు మేరకు సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నందవరం ఎస్సీ కాలనీ, కలగొట్ల గుడి వీధి, లింగాయత్ వీధి, తెలుగు వీధి, బుక్కట్ల వీధి, మునుస్వామి దేవాలయం వీధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసి నందవరం గ్రామంలో కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకొని తెలుగుదేశం పార్టీకి ముఖ్య నాయకులు ఇంటి దగ్గరికి వెళ్లి ప్రశంసించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ కే మల్లయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయి మాధవరావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ పుష్పావతి, మండల సహకార సొసైటీ చైర్మన్ గోపాల్,మండల టిడిపి కన్వీనర్ ఖాసిం వలి, మాజీ మండల కన్వీనర్ చిన్న రాముడు,నందవరం గ్రామ అధ్యక్షులు భీమ శేఖర్, మాజీ ఎంపిటిసి తిమ్మరాజు, బూత్ కన్వీనర్లు, నరసింహ, టి ఈరన్న, వెంకటేష్, వీరేష్, గోపి, దేవల్ల లక్షప్ప, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు







# విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లు తొలగించాలి

**సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు**

**పెద్దకడబూరు జులై 05 (పల్లెసాక్షి ):** విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లను తొలగించాలంటూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి వీరేష్,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయ, సహాయ కార్యదర్శులు కుమ్మరి చంద్ర, తిక్కన్న మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ మోటార్లకు స్మార్ట్ మీటర్లను తొలగిస్తామని,పెంచివిద్యుత్ చార్జీలు తగ్గిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట తప్పడం సిగ్గు చేటన్నారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని చెప్పిన టీడీపీ నాయకులు ఇప్పుడు మద్దతు ఇవ్వడం ఏంటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే విద్యుత్ బిల్లులు చెల్లించలేక రైతులు నానా అవస్థలు పడుతుంటే, మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ చార్జీలు తగ్గించి,స్మార్ట్ మీటర్లను తొలగించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ శాఖ ఏఈ సుబ్బారెడ్డికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జాఫర్ పటేల్ షేక్షావలి,డోల హనుమంతు కడుబురప్ప,మహమ్మద్, బుడ్డన్న,నాగన్న,ముక్కన్న తదితరులు పాల్గొన్నారు.




# సహకార సొసైటీలో ఎరువులు పంపిణీ

**ఎమ్మిగనూరు జూలై 5 పల్లె సాక్షి** నందవరం మండలంలో ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు రాయితీపై యూరియా, ఎరువులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగులో అధునాతన పద్ధతులను వాడి దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు...






# భక్తి శ్రద్ధలతో ఫాతేహాల్

**ఉయ్యాలవాడ, జూలై 5:( టుడే పల్లె సాక్షి)** మొహరం పండగ పురస్కరించుకొని శనివారం ఉయ్యాలవాడలో పీర్ల చావిడిల్లో కొలువుదీరిన పీర్లకు భక్తులు ఫాతేహాలు సమర్పించారు. దస్తగిరి, మౌలాలి, ఖాసీం స్వామి పీర్లకు చక్కెర, పులగం, పానకం నైవేద్యంగా సమర్పించారు.



## పీకలబెట్ట గ్రామంలో...


# హుసేన్ హుస్సేన్ జుబేర్ తాత పెద్ద సరిగెస్..


**మొహర్రం సందర్భంగా హుసేన్ హుస్సేన్ పీర్లకు ప్రత్యేక సదివింపులు... శనివారం వేకువ జాము నుండే జుబేర్ తాత పెద్ద సావారీ సరిగెస్**

**అగ్నిమంటల్లో రొట్టెలు కాల్చిన జుబేర్ తాత భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు**

**పెద్దకడబూరు,జూలై 5 పల్లె సాక్షి :** మొహర్రం వేడుకలలో భాగంగా శనివారం పెద్దకడబూరు మండల పరిధిలోనే పీకలబెట్టా గ్రామంలో కొలువుదీరిన పీర్లు హుసేన్ హుస్సేన్ తాత జుబేర్ తాత ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక సదివింపులు మరియు పూజలు నిర్వహించారు.గ్రామ చావిడి సమీపంలో కొలువైన పీర్లు హుసెన్ హుస్సేన్ తాత సదివింపులు గావించేందుకు భక్తులు క్యూలో నిలుచున్నారు.వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జుబేర్ తాత తెలియజేస్తూ దాదాపుగా కొన్ని సంవత్సరాల నుండి నాకు ప్రత్యేకంగా సంక్రమించడం జరిగిందని తెలిపారు.ఆదివారం తెల్లవారుజామున జుబేర్ తాత హుసేన్ హుస్సేన్ తాత నడిచేటందుకు అవసరమైన అగ్నిగుండంను భక్తులు సిద్ధం చేశారు.తెల్లవారుజామున 4 గంటల నుంచి జుబేర్ తాత హుసేన్ హుస్సేన్ పీర్ల తాతను తమ భుజాలపై మోసుకొని గ్రామంలోని భక్తుల ఇళ్లను సందర్శించి ప్రత్యేక పూజలు అందుకుంటారు.గ్రామ పురవీధుల గుండా ఊరేగుతూ పెద్ద మసీదు వద్దకు చేరుకొని అక్కడ సిద్ధం చేసిన అగ్నిగుండంలో వేలాది భక్తుల సమక్షంలో నడిచి విస్మయ పరుస్తారు.అనంతరం జుబేర్ తాత అగ్నిగుండంలో రొట్టెలు కాల్చడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ మూలింటి లక్ష్మి,తోవి ఈరన్న,మూలింటి మూకిరెడ్డి, హనుమంతు,వైస్ సర్పంచ్ నాగరాజు,గ్రామ పెద్దలు గ్రామ భక్తాదులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.










EDITED&PUBLISHED AND OWNED BY EDITOR:V.LINGAMURTHY. PUBLISHED AT DOOR NO:4/83,BC COLONY, KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, PINCODE:518360.MURTHY OFFSET PRINTERS D.NO:4/83,KAMBALADINNE (V), PEDDAKADUBUR (M), KURNOOL (D), ANDRA PRADESH, CONTACT NO:9000367833.RNI,APTEL/2022/82037 E-MAIL ID:pallesakshi2022@gmail.com